# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

శుక్రవారం 02, అక్టోబర్ 2026 | 16 పేజీలు



సీఎస్‌లో...

## రూ. 200 కోట్లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి

ఏదులాపురం మున్సిపాలిటీలో టీజీఎన్ పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం

గృహజ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ వర్తించినట్లు వెల్లడి

ప్రభాత వార్త ఖమ్మం రూరల్ :

# ముడి పామాయిల్‌కి.. మురికంటుకుంది!



- అంత మాత్రాన నాది తప్పంటే ఎలా
- బురద అంటితే సరుకు తీసుకోరేమోనని భయపడ్డా
- సరే..తప్పయితే ఇంకెప్పుడూ ఆ పనిచేయను
- ఇదీ..ఫెడరేషన్‌కి పట్టుబడ్డ ఓ కాంట్రాక్టర్ "హాస్యవల్లరి"
- తన సంజాయిషీలో ఈవిధంగా లెంపలేసుకున్నాడు
- ఇది రాశాక "ఇంకు ఆరకముందే" మళ్ళీ దగాకు తెగబడ్డాడు
- ఇంత జరుగుతున్నా ఫెడరేషన్ మొద్దునిద్ర
- వీళ్ళ సహకారం లేకపోతే వాళ్ళకు అంత ధైర్యం రాదు
- మితిమీరిన కొవ్వు తో క్రూడాయిల్ అమ్మకాలపై ప్రభావం పడిందా
- రైతు ప్రయోజనాలకు ప్రమాదం పొంచి ఉందనే ఆందోళన
- అధికారులు మౌనం వీడకుంటే అనర్థాలు తప్పదు

## అందుకే నీళ్లతో శుభ్రంగా కడిగేశా

ప్రభాతవార్త ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం

ఓ బడా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ ఇదే ఏడాది జూలై నెల మధ్యలో పాడు పనిచేస్తూ తెలంగాణా ఆయిల్‌ఫెడ్ కి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. లోడైన ముడిపామాయిల్ ట్రక్కులో దండిగా నీరు నింపుతూ రైతుకు నిర్భయంగా వెన్నుపోటు పొడుస్తూ వీధికెక్కాడు. దీన్ని సమాఖ్య చాలా సీరియస్‌గా భావించి.,ఎల్ఆర్ నెంబర్: ఓపిడి/డిఓ ఎఎస్‌పిటి/ఎడ్మిన్/2026..2027 తేదీ: 18.07.2026 ద్వారా ఆ ప్రబుద్ధుడికి నోటీస్ జారీ చేసింది. రవాణా అగ్రిమెంట్ లోని ఒప్పందాన్ని కాలదన్ని ముడిపామాయిల్ పై నిబంధనలకు విరుద్ధంగా నీళ్ళు కొడుతున్నందుకు మీమీద క్రమశిక్షణా చర్యలు ఎందుకు తీసుకోకూడదో సంజాయిషీ ఇవ్వాలని అందులో ఆదేశించారు. ఈ నేపథ్యంలో సదరు కాంట్రాక్టర్ ఇచ్చిన జవాబు కామెడీ పుట్టించేదిగా ఉన్నది. ఆ వివరణ ఇలా సాగింది. "ముడిపామాయిల్‌ని మేము

2వ పేజీలో...


2వ పేజీలో...

# ప్రజాభీష్టం మేరకు ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలి

- కన్నాయిగూడెం-భద్రాచలం రహదారి చూస్తే పాలన తీరు అర్థమవుతుంది
- కరకట్ట పునర్నిర్మాణ బాధ్యత కేంద్రానిదే
- ముంపు మండలాల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

భద్రాచలం, ప్రభాతవార్త:

పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రజాభీష్టం మేరకు ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలని సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

ముంపు మండలాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు సీపీఎం పోలవరం జిల్లా కమిటీ చేపట్టిన మోటార్‌సైకిల్ యాత్ర గురువారం భద్రాచలం సరిహద్దుకు చేరుకుంది. రాజుపేటలో సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో యాత్రకు ఘన స్వాగతం పలికారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ కుంజ బొజ్జి స్మారక స్థూపానికి శ్రీనివాసరావు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు


2వ పేజీలో...

# మంత్రి తుమ్మల కృషితో... ఇంటిగ్రేటెడ్ కార్యాలయానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- ఇంటిగ్రేటెడ్ ఆర్డీవో కార్యాలయం మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటికి మంత్రి తుమ్మల కృతజ్ఞ..తలు
- ఖమ్మంలో ఆధునిక ఆర్డీవో కార్యాలయ సముదాయానికి మోక్షం..
- ఒకే గొడుగు కింద రెవెన్యూ సేవలు
- ప్రజలకు తప్పనున్న తిప్పలు

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:

ధాన్యాగారంగా, వాణిజ్య కేంద్రంగా పేరొందిన ఖమ్మం గడ్డపై పాలనా సౌధాలు కాలానుగుణంగా కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. పొలం హద్దుల నుంచి ధ్రువీకరణ పత్రాల వరకు, భూ వివాదాల నుంచి సంక్షేమ దరఖాస్తుల వరకు ప్రతి రెవెన్యూ పనికీ గ్రామీణులు జిల్లా కేంద్రానికి వచ్చి, ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరగాల్సిన పరిస్థితికి ఇక తెరపడనుంది. ఖమ్మంలో నూతన ఇంటిగ్రేటెడ్ ఆర్డీవో కార్యాలయ సముదాయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.

# ప్రేమను కాదన్నందుకు.. ప్రాణం తీశాడు



జూలూరుపాడు, ప్రభాతవార్త


2వ పేజీలో...

# ముడి పామాయిల్‌కి మురికంటుకుంది !!

మొదటి పేజీ తరువాయి..

ట్రక్కుల్లో లోడ్ చేశాక..ఆ గెలల్లో కొన్నింటికి తీవ్ర మురికి అంటుకున్న విషయాన్ని గమనించాం. ఫ్యాక్టరీలకు పంపాల్సి ఉన్న సరుకు అతి పవిత్రంగా ఉండాలనే సదాశయంతో మా డ్రైవర్ ఆ గెలలను నీళ్ళతో కడిగి పారేశాడు. మురికితో ఉంటే ఫ్యాక్టరీ సరుకు తీసుకోదేమోననే భయంతో ఇలా చేశాం తప్పా..మాకు మరో దురుద్దేశ్యం లేదు. ఒకవేళ ఇదే తప్పనుకుంటే ఇకముందు ఇలాంటి పని చేయం" అంటూ ఈ కాంట్రాక్టర్ సంజాయిషీ ఇచ్చుకున్నాడు. ఐతే దీన్ని రాశాక ఈ "సిరా తడి ఆరకముందే" మళ్ళీ చీకట్లో దందా మొదలెట్టాడు. పెద్దఎత్తున ఎఫ్ఎఫ్బి లోడ్ చేసిన ట్రక్కుల్లో నీళ్ళు కొడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. దీన్నిబట్టి చూస్తే ఏం అర్థమవుతున్నది. ఫెడరేషన్ పట్టుకున్నా షోకాజ్‌నోటీస్‌లు ఇచ్చినా..వీళ్ళకి ఏవిధమైన భయం లేదు. దగాకోర్ పనులు నిర్విఘ్నంగా నిర్భీతిగా సాగిస్తున్నారు. కాబట్టి ఇలాంటి దోపిడీ మీద సమాఖ్య ఎలాంటి కట్టడీ చేయలేకపోతున్నదని తెలిపోయింది. మీరెంత మీలెక్కెంత అన్న రీతిలో కాంట్రాక్టర్లు ఇలా పేట్రేగిపోతుంటే ఫెడరేషన్ చేష్టలుడిగా చూస్తున్నది. కనీస కట్టడి చేసే సత్తా వీళ్ళదగ్గర కనిపించడంలేదు. ముల్కలపల్లి వైపునుంచి నీళ్ళతో లోడైన వాటర్ ట్యాంకుని మంగళవారం రాత్రి ప్రభాతవార్త రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని గూగుల్‌టేకౌట్‌తో సహా ఫోటోలను ఫ్యాక్టరీకి పెట్టినా..ఆ మరుసటి గంటలో అదే లారీ రాజమార్గంలో కనీస తనిఖీ లేకుండా అన్‌లోడ్ అయిందంటే ఈ స్మగ్లర్లు ఎంత బలవంతులో మళ్ళీ ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

**రైతు సంఘాల అడ్రసెక్కడ**

ముడిపామాయిల్ గెలలపై విచ్చలవిడిగా నీళ్ల కొడుతూ..టిప్పర్లని వాటర్ ట్యాంకులుగా మార్చి..నిలువు దోపిడీకి పాల్పడుతుంటే రైతు సంఘాల వారి స్పందన కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. పెనుబల్లి, సత్తుపల్లి, జగన్నాధపురం, పాల్వంచ, ఇలా అనేక ప్రాంతాల్లో కలెక్షన్ సెంటర్లమీద తీవ్ర ఆరోపణల పరంపర కొనసాగుతున్నది. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నారు. ఈ దోపిడీ కారణంగా భవిష్యత్తులో యావత్ పామాయిల్ సాగే సంక్షోభంలో పడే ప్రమాదకర పరిస్థితులు సమీపిస్తున్నందున సంఘాలు స్పందించాల్సిన అవసరం కనిపిస్తున్నదని అదే సాధారణ రైతాంగం ఆశిస్తున్నది. కొందరు సీనియర్లకు ప్రధాన అనుచరులుగా ఉన్నవారు సయితం ఇలాటి పనులకు పాల్పడుతున్న ఉదంతం బయటపడింది. అలాంటప్పుడు ఇక్కడ ఆశ్రితపక్షపాతాలకు తల్లొగ్గితే వ్యక్తిత్వాన్ని కోల్పోతారు. ఇది ఎవరికి అర్ధంకావాలో వారికే అర్ధమవుతుంది. సామాన్య రైతాంగమంతా ఇదే పాయింట్‌మీద నిశితంగా గమనిస్తున్నారు. నీళ్ళు కొడుతున్నప్పుడు సిపిఒ లో తీవ్రస్థాయిలో కొవ్వు నిల్వలు పేరుకుపోతున్నట్లు ఆందోళన వ్యక్తమవుతున్నది. ఓ ప్రైవేటు కంపెనీ వారి ఏరియాలో వారికి నేరుగా ఆయిల్‌ఫెడ్ వారు తన సొంత ఆదాయంతో "తోమాల సేవ" చేస్తూ వారి ప్రసన్నం కోసం నానా పాట్లు పడుతూ..వారి ప్రాంతాల్లోని పనికిరాని పామాయిల్ గెలలను నెత్తికెత్తుకుని ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో సిపిఒ అమ్మకాల్లో అగచాట్లు పడుతున్నట్లు తీవ్ర ఆరోపణలున్నాయి. ఇది ప్రస్తుతానికి అనుమానంగానే ఉంది. సమగ్ర మార్కెటింగ్ వివరాలు చేతికి వస్తే తప్ప ఏ జరిగిందో చెప్పలేము. సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడుగుతున్నా దాన్ని బయటపెట్టేందుకు జంకుతుండటంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి. తర్వాతి సంచికలో మరిన్ని ఆసక్తికర లోగుట్టుని ఆధారాలతో సహా అందించడం జరుగుతుంది. సరే ఇంతకీ అసలు విషయానికి వస్తే..తాజాగా పట్టుబడ్డ గుత్తేదార్లమీద ఫెడరేషన్ చర్యలు తీసుకుంటుందా..పోనీలే అంతా మనవాళ్ళే కదా అని వదిలేస్తారా..ఏమో చూద్దాం ఏం జరుగుతుందో.

# మంత్రి తుమ్మల కృషితో... ఇంటిగ్రేటెడ్ కార్యాలయానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి..

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేసిన కృషి ఫలితంగా ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి.

**రెవెన్యూ మంత్రి, ముఖ్యమంత్రికి పలుమార్లు విజ్ఞప్తి...**

ఖమ్మం ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఆర్డీవో కార్యాలయ సముదాయాన్ని మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని పలుమార్లు కోరారు. ఈ మేరకు లేఖలు కూడా సమర్పించారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తులు, నిరంతర కృషికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు నూతన ఇంటిగ్రేటెడ్ ఆర్డీవో కార్యాలయ సముదాయాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**జీవో 596తో కదలిక...**

రెవెన్యూ (డీఏసీఎంఆర్ఎఫ్) విభాగం కార్యదర్శి లోకేశ్ కుమార్ డీఎస్ శనివారం (26092026) జీవో ఆర్టీ నంబరు 596 జారీ చేశారు. ఖమ్మం జిల్లాలో కొత్త ఇంటిగ్రేటెడ్ ఆర్డీవో కార్యాలయ సముదాయాన్ని మంజూరు చేస్తున్నట్లు అందులో స్పష్టం చేశారు. ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)ను కోరారు. గవర్నర్ పేరుతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

**ఇప్పటికే పచ్చజెండా ఊపిన ప్రభుత్వం...**

రెవెన్యూ కార్యాలయ భవనాల విషయంలో ప్రభుత్వం ఇప్పటికే కదిలింది. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మించాలని జూన్ 25న జీవో 375, జులై 14న జీవోలు 427, 428 జారీ అయ్యాయి. ఆ కొనసాగింపుగా, వచ్చిన వినతి మేరకు ఖమ్మం జిల్లాకు ఇంటిగ్రేటెడ్ సముదాయాన్ని ప్రత్యేకంగా మంజూరు చేశారు.

**ఒకేచోట అన్ని సేవలు... అదే ఇంటిగ్రేటెడ్ లక్ష్యం...**

ఇంటిగ్రేటెడ్ కార్యాలయం అంటే కేవలం కొత్త భవనం కాదు. వేర్వేరు చోట్ల ఉన్న విభాగాలను ఒకే ప్రాంగణంలోకి తెచ్చి, ప్రజలకు సమయం, శ్రమ, ఖర్చు మిగిల్చే ఏర్పాటు. దరఖాస్తుదారులు ఒక్కో పనికి ఒక్కో కార్యాలయం వెతుక్కోవాల్సిన అవసరం తగ్గుతుందని, అధికారుల మధ్య సమ న్వయం మెరుగై ఫైళ్లు వేగంగా కదులుతాయని భావిస్తున్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల నుంచి వచ్చే రైతులు, వృద్ధులు, మహిళలకు ఇది పెద్ద ఊరట కానుంది.

**ఆధునిక సౌకర్యాలతో... అత్యాధునిక సాంకేతికతతో...**

ఈ సముదాయాన్ని ఆధునిక సౌకర్యాలతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించను న్నారు. డిజిటల్ విధానాలతో పౌరసేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా తీర్చిదిద్దాల న్నది ఉద్దేశం. మెరుగైన పని వాతావరణంతో సిబ్బంది పనితీరూ పెరుగుతుందని అంచనా.

**ఖమ్మం అభివృద్ధిలో మరో అడుగు...**

జిల్లా అభివృద్ధిపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజావసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమమైందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు నిధుల విడుదల, స్థల నిర్ణయం, నిర్మాణ ప్రక్రియ వేగంగా పూర్తయితే, ఖమ్మం ప్రజలకు ఆధునిక పాలనా సౌధం త్వరలోనే అందుబాటులోకి వస్తుంది.

# ప్రజాభీష్టం మేరకు ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలి

మొదటి పేజీ తరువాయి..

లోకనాథం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పోలవరం ముంపు బాధితుల పునరావాసం, మౌలిక వసతులపై ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపడం లేదన్నారు.

కన్నాయిగూడెం నుంచి భద్రాచలం వరకు రహదారి దుస్థితిని చూస్తే కూటమి ప్రభుత్వ పాలన ఎలా ఉందో అర్థమవుతుందని విమర్శించారు.

ఎటపాక-భద్రాచలం సరిహద్దులోని కరకట్ట స్లూయిజ్ మరమ్మతుల విషయంలో రెండు ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. పోలవరం బ్యాక్‌వాటర్ నుంచి భద్రాచలం పట్టణాన్ని, రామాలయాన్ని రక్షించేందుకు కరకట్టను శాశ్వత ప్రాతిపదికన పునర్నిర్మించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శాస్త్రీయ అంచనాలు లేకుండా పోలవరం ముంపు ప్రాంతాల విభజన చేయడం వల్లే అనేక సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు.

ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# ప్రేమను కాదన్నందుకు.. ప్రాణం తీశాడు

**హరిణి హత్య కేసులో వీడిన మిస్టరీ**

**బైక్ గేర్ వైర్ ను మెడకు బిగించి హత్య**

**నిందితుడు పవన్ కుమార్ అరెస్ట్, రిమాండ్**

**కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 1:** జూలూరుపాడు మండలం వెంగన్నపాలెంలో గత నెల 22న జరిగిన నర్సింగ్ విద్యార్థిని హరిణి అనుమానాస్పద మృతి కేసును పోలీసులు హత్య కేసుగా ఛేదించారు. ప్రేమను నిరాకరించిందనే ఆగ్రహంతో ఆమెను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో అదే గ్రామానికి చెందిన దేవరకొండ పవన్‌కుమార్‌ను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు, హత్యకు ఉపయోగించిన బైక్ గేర్ వైర్‌తో పాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు.

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. హరిణి మృతదేహానికి నిర్వహించిన శవపంచనామా, వైద్య నివేదికలో ఆమె మెడకు వైరు వంటి వస్తువుతో బిగించి హత్య చేసిన ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. దీంతో తొలుత అనుమానాస్పద మృతిగా నమోదైన కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

**ఏడెనిమిదేళ్లుగా ప్రేమ**

పోలీసుల వివరాల ప్రకారం.. హరిణి, పవన్‌కుమార్ ఒకే గ్రామానికి చెందినవారు. గత ఏడెనిమిదేళ్లుగా వీరి మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగింది. ఈ విషయం ఇరు కుటుంబాల పెద్దలకు తెలియడంతో 2020లో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఇకపై తాము వేర్వేరుగా ఉంటామని అప్పట్లో ఇద్దరూ అంగీకరించారు. అయితే కొంతకాలం తర్వాత పవన్‌కుమార్ మళ్లీ హరిణి వెంటపడడంతో వారి మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగింది. అయితే ఇటీవల పవన్‌కుమార్ ప్రవర్తనపై హరిణి అసంతృప్తి వ్యక్తం చేసి అతడిని దూరం పెట్టినట్లు పోలీసులు తెలిపారు. సోషల్ మీడియా ఖాతాలను మార్చుకోవడంతో పాటు ఇతర వ్యక్తులతో పరిచయాలు ఏర్పడ్డాయని పవన్‌కుమార్‌లో ఆమెపై అనుమానం పెరిగిందని పేర్కొన్నారు. దీంతో హరిణిపై ఆగ్రహం పెంచుకున్న అతడు ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసులు తెలిపారు.





**ఇంట్లోకి వెళ్లి హత్య**

గత నెల 21న బంధువుల కార్యక్రమానికి హాజరయ్యేందుకు హరిణి పిన్ని ఇంటి నుంచి వెంగన్నపాలెంలోని తన ఇంటికి వచ్చింది. మరుసటి రోజు పవన్‌కుమార్ ఆమెకు ఫోన్ చేయగా హరిణి కాల్ కట్ చేసింది. మధ్యాహ్నం సమయంలో హరిణి తల్లి రాజేశ్వరి ఇంటి నుంచి బయటకు వెళ్లిన విషయాన్ని గమనించిన పవన్‌కుమార్ ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. పవన్‌కుమార్‌కు ఉద్యోగం లేదని, అతడి ప్రవర్తన సరిగా లేదని హరిణి వ్యతిరేకించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన పవన్‌కుమార్ తన వెంట తెచ్చుకున్న మోటార్‌సైకిల్ గేర్ వైర్‌ను హరిణి మెడకు వెనుక నుంచి బిగించి బలంగా లాగడంతో ఆమె మృతి చెందినట్లు దర్యాప్తులో వెల్లడైందని డీఎస్పీ తెలిపారు.

**తల్లి అనుమానంతో వెలుగులోకి..**

పని నిమిత్తం బయటకు వెళ్లిన హరిణి తల్లి రాజేశ్వరి ఇంటికి తిరిగి రాకముందే అనుమానం రావడంతో ఓ చిన్నారిని ఇంటి వద్దకు వెళ్లి చూడమని పంపింది. తలుపులు తీయకపోవడంతో ఆ చిన్నారి తిరిగి వచ్చి రాజేశ్వరికి సమాచారం ఇచ్చింది. వెంటనే ఇంటికి వచ్చిన రాజేశ్వరి పరిశీలించగా వెనుక తలుపులు తెరిచి ఉండటంతో పాటు హరిణి కనిపించలేదు. ఇంటి పరిసరాల్లో వెతకగా బాత్‌రూమ్ సమీపంలోని కట్టెల వద్ద కన్న కూతురు హరిణి విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి సొమ్మసిల్లింది. అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఫోన్ వినియోగించకుండా పరారీ**

హత్య అనంతరం పవన్‌కుమార్ తన ద్విచక్ర వాహనాన్ని ఎవరికీ కనిపించని ప్రదేశంలో ఉంచి అక్కడి నుంచి పరారైనట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం ఫోన్ వినియోగించకుండా బస్సులో విశాఖపట్నం వెళ్లి, అక్కడి నుంచి తిరుపతి వెళ్లినట్లు దర్యాప్తులో గుర్తించారు. అనంతరం ఖమ్మం చేరుకున్న అతడు రాపిడోలో పనిచేసి జీవించేందుకు తన ద్విచక్ర వాహనం తీసుకెళ్లేందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో గురువారం ఉదయం సీతారామ ప్రాజెక్టు కాలువ సమీపంలో పవన్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి బైక్, రెండు మొబైల్ ఫోన్లు, హత్యకు ఉపయోగించిన గేర్ వైర్‌తో పాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

**పోలీసు బృందానికి అభినందనలు**

హరిణి తల్లి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ తక్కువ సమయంలో కేసును ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ రోహిత్‌రాజు ఐపీఎస్ తరఫున డీఎస్పీ ఆదినారాయణ ప్రత్యేకంగా అభినందించారు. జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, ఎస్ఐ జీనత్‌కుమార్, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయసింహారెడ్డి, అదనపు ఎస్సై మనిషా ఇతర పోలీసు సిబ్బందిని అభినందించారు.

# తల్లాడ మండలంలో పొంగులేటి ఎమ్మెల్యే పరామర్శలు

**తల్లాడ అక్టోబర్ 1 ప్రభాతవార్త**

తల్లాడ మండలం ఇటీవల మృతి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు గువ్వల రామిరెడ్డి దుండేటి కేశవరెడ్డి కుటుంబాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ లు పరామర్శించారు మంగళవారం గురువారం రామిరెడ్డి దశదిన కర్మ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యేలు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు అక్కడి నుండి గొల్లగూడెంలోని దొండేటి కేశవరెడ్డి ఇంటికి వెళ్లి ఆమెను ఓదార్చరు ఈ సందర్భంగా కేశవరెడ్డితో



ఉన్న సంబంధాలను గుర్తు చేసుకున్నారు అలాగే తల్లాడలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఇటీవల వైద్య సేవలు పొంది ఇంటికి రాగా ఆయన వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఐడీపీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మండల కాంగ్రెస్



అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి గోవింద శ్రీనివాసరావు దుండేటి వీరారెడ్డి దిరిశాల నరసింహారావు జక్కంపూడి కిషోర్ తుమ్మలపల్లి రమేష్ కీసర వెంకటరెడ్డి ఎర్రి నరసింహారావు దీవెలా కృష్ణయ్య పొట్టేటి జనార్దన్ రెడ్డి పగడాల లచ్చిరెడ్డి గణేష్ రవి తదితరులు పాల్గొన్నారు

# హత్యాయత్నం కేసులో నిందితుడుకి ఏడాది జైలు

**కొణిజర్ల, అక్టోబర్ 01 ప్రభాత వార్త:**

హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ ఖమ్మం రెండో అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ దారావత్ సీతారాములు (48) అదే గ్రామానికి చెందిన బానోత్ బాలాజీతో డ్రైనేజీ చెత్త తొలగించే విషయంలో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో 2025 మార్చి 15న బాలాజీపై పికాసి పారతో దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమైంది. బాధితుడి ఫిర్యాదుతో కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 66/2025, ఎస్సీ నంబర్ 52/2025గా బీఎన్ఎస్ సెక్షన్ 109(1) కింద కేసు నమోదైంది. విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ రెండో అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు ఇన్‌చార్జి, ఐదో అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు ప్రత్యేక మహిళా కోర్టు న్యాయమూర్తి వాసుకుల శ్రీనయ్య తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకపోతే అదనంగా మూడు నెలల జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ఎస్సై జి.సూరజ్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పీవీడీ లక్ష్మి, కోర్టు కానిస్టేబుల్ పి.మల్లిక్ హరివరావు, కోర్టు లైజన్ ఎస్సై కె.శ్రీకాంత్, హోంగార్డు అధికారి సయ్యద్ యూసఫ్ సేవలందించారు.

## సెంట్రల్ లైటింగ్, డివైడర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

**తల్లాడ, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**



జిల్లాలో ప్రధాన నగరాలకు కూడలిగా ఉన్న తల్లాడ పట్టణంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్ ఏర్పాటుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ˇ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయకి వినతిపత్రం అందించారు. గురువారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యేకు వారు వినతిని అందించారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్ లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు, వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా వివరాలు అందించి, సెంట్రల్ లైటింగ్, డివైడర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి కిషోర్, తుమ్మలపల్లి రమేష్, పోట్రూ శరత్ బాబు, గోవిందు శ్రీనివాసరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎర్రి నరసింహారావు, కోడూరి రాము, తాళ్ల జోసెఫ్ పాల్గొన్నారు.

## పాస్టర్లకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి




**తల్లాడ, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

రాష్ట్రంలో ఉన్న నిరుపేద క్రైస్తవ పాస్టర్లకు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డేవిడ్ సుదర్శనం డిమాండ్ చేశారు. గురువారం జరిగిన టిసిసి మండల పాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాస్టర్లకు ఆంధ్ర రాష్ట్రంలో ఇచ్చిన విధంగా 5వేల గౌరవ వేతనాన్ని తెలంగాణ ప్రభుత్వం కూడా ఇవ్వాలని కోరారు. ఆయనను పాస్టర్లు శాలువాలతో సన్మానించి సత్కరించారు. టిసిసి జిల్లా గాస్పెల్ సింగర్ ఖమ్మంపాటి ఇశ్రాయేలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిసిసి జిల్లా అధ్యక్షులు గుంటి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి నిరీక్షణ రావు, మీడియా అధ్యక్షులు నారపోగు ప్రసాద్, తల్లాడ మండల అధ్యక్షులు ఇనపనూరి ప్రకాష్ రావు, సంఘసాని దానియేలు, దేవ సహాయం పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు

ˉ వైరా అక్టోబర్ 1 (ప్రభాతవార్త



)వైరా పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌చార్జి గ్రంధి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ చౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గ్రంధి ప్రవీణ్‌కుమార్ కోరారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా వేడుకలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## అనారోగ్యంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి మృతి

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 1)**



దుమ్ముగూడెం మండల పరిధిలోని కే దంతెనం గ్రామపంచాయతీ కార్యదర్శి బెక్కంటి మాధవి (33) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది మృతురాలు మాధవి 2022 సంవత్సరంలోని కే దంతనం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టింది ఇదిఇలా ఉండగా 2025 సంవత్సరంలో ఆమెకు గుండెకు సంబంధించిన వ్యాధి రాగా అందుకు ఆపరేషన్ నిమిత్తం లక్షల్లో రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో తోటి ఉద్యోగస్తులు పలువురు మండల అధికారులు ప్రజా ప్రతినిధులు స్నేహితులు ఆమె గుండె ఆపరేషన్ కు అయ్యే ఖర్చులు డొనేషన్ రూపంలో సేకరించి ఆమెకు అందించారు గుండె ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆమెకు మృత్యువు మరో రూపంలో వచ్చింది గుండె ఆపరేషన్ పూర్తి చేసుకొని ఆరోగ్యం నిలకడగా ఉన్న సమయంలో ఆమెకు క్యాన్సర్ సోకింది దీంతో క్యాన్సర్ కు సంబంధించిన చికిత్సలు తీసుకుంటుండగా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించి గురువారం మృతి చెందింది దీంతో ఆమెతో పని చేసిన తోటి ఉద్యోగులు స్నేహితులు ఆమె మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు

# నేరాలు-దారుణాలు

## పోలీసులకు తల్లాడ లో సన్మానం



**తల్లాడ అక్టోబర్ 1 ప్రభాతవా ర్త**

తల్లాడ పోలీస్ స్టేషన్లో గత నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పదోన్నతి పై వెళ్తున్న నేపథ్యంలో ఎస్సై ఎన్ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏ ఎస్ఐగా పదోన్న తిపై వెళ్తున్న కంటే చెన్నారావు 15 రోజుల నుండి హెడ్ కానిస్టేబుల్ గా విధుల్లో చేరిన పిచ్చయ్య ఏఎస్ఐగా గత నాలుగు సంవత్సరాల నుండి హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ బోనకల్ కు బదిలీ అయిన వెంకటేశ్వరావును స్టేషన్ సిబ్బంది జర్నలిస్టులు రాజకీయ నాయకులు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. తాము ఊహించిన దాని కంటే ఈ కార్యక్రమం నిర్వహించి నందుకు ఎస్సై కు అభినందనలు తెలిపారు ఎస్ఐ కూడా తాను లేని సమయంలో బాగా కష్టపడ్డారని కొనియాడారు. ఏది ఏమైనా తల్లాడ ఎస్సై ముగ్గురు సిబ్బందినీ సన్మానించి రాజకీయ నాయకుల్ని మాత్రం విభజించి పాలించినట్లుగా సన్మానానికి ఆహ్వానించారంటంలో సందేహం లేదు

## రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా టి బాబు

**తల్లాడ అక్టోబర్ 1 ప్రభాతవార్త**



రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా తల్లాడకు చెందిన సీనియర్ డీలర్ టి బాబు సంయుక్త కార్యదర్శిగా దివంగత స్వాతంత్ర సమరయోధులు సీనియర్ రేషన్ డీలర్ అయిన వేమిశెట్టి జనార్దన్ రావు మనవడు షరాబు మణికంఠ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా గురువారం తల్లాడ మండలానికి చెందిన సహచర డీలర్లు టి బాబు మణికంఠను సన్మానించి అభిమానం చాటుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ లక్ష్యం కోసం తమను జిల్లా స్థాయిలో ఎంపిక చేశా రో ఆ లక్ష్యం నెరవేరడం కోసం కోసం తన శక్తి మేరా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పునాటి రామారావు కట్టముడి శీను పినపాక శ్రీను టీ కమల నూతనకల్ కృష్ణ గుంటుపల్లి రవి శంకర్ నాగేశ్వరావు తేలపుట కృష్ణ సుధా రఘు తదితరులు పాల్గొన్నారు

## రైతు బాంధవుడు రామచంద్రయ్య కన్నుమూ త

**పెనుబల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార**



_రైతు బాంధవుడు ఎలమంచి రామచంద్రయ్య (82) గురువారం తన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. పేద కుటుంబంలో జన్మించిన రామచంద్రయ్య తన స్వశక్తితో అంచలంచలు ఎదిగి పెనుబల్లి మండలంలో ఉన్నత స్థాయి కుటుంబాల వరుసలో చేరారు. పురుగు మందుల వ్యాపారం, పెట్రోల్ బంక్ నిర్వహణ చేశారు. మామిడి తోటల పెంపకం పై అనేక మంది రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చి ఈ ప్రాంతంలో మామిడి తోటలు సాగుకు అనువైన ప్రాంతంగా గుర్తింపునిచ్చారు. ఆయన గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్న తరుణంలో స్థానిక ఆలయ నిర్వహణకు ఎకరం భూమిని అందజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు వంటి నాయకులతో పరిచయం అక్కరలేని సుపరిచితుడు రామచంద్రయ్య. ఆయనకు భార్య. ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్నమండల వాసులు రామచంద్రయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.




# 59 మంది రక్తదానం.. మానవతా సేవకు చేయూత

## ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేయాలి : డీఐజీ రాజేష్ పాండే

**భద్రాచలం, అక్టోబర్ 1(ప్రభాతవార్త):**

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఇంజిరాంలో 219వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఆపరేషన్ కొంటా అధికారి, డీఐజీ రాజేష్ పాండే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం గొప్ప మానవతా సేవ



అని, ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా, కేన్సర్ బాధితులకు అత్యవసర సమయాల్లో రక్తం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమాండెంట్లు ప్రేమ్‌జీత్ కుమార్, విజయ భాస్కర్, పార్థసారథి ఘోష్, విశ్వదీప్, సుధీర్ కుమార్ చౌహాన్, వైద్యాధికారి డాక్టర్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు. మొత్తం ..59 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు... ఐఆర్‌సీఎస్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుళ్ల నాగేశ్వరరావు రక్తదాతలను అభినందించారు. భద్రాచలం ఐఆర్‌సీఎస్ బ్లడ్ బ్యాంక్ ఆధునిక సౌకర్యాలతో సురక్షి త రక్తాన్ని అవసరమైన వారికి అందిస్తోందని వారు తెలిపారు. సీఆర్పీఎఫ్ అధికారులకు ఐఆర్‌సీఎస్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.ఎస్.ఆర్. చంద్రప్రసాద్, జిల్లా కోశాధికారి టి.వి. బాలయోగి, బి.బి.జి. తిలక్, ఎం.బి. నర్సారెడ్డి, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కొత్తపల్లి విద్యార్థులు ఎంపిక

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 1)**



కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో బుధవారం జరిగిన పాఠశాలల జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ హాకీ క్రీడా పోటీలు అండర్ 14 విభాగంలో పాల్గొని పీఎం శ్రీ ఆశ్రమ ఉన్నత కొత్తపల్లి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు కె జస్వంత్ 9 వ తరగతి ఎం జీవన్ బాబు 8వ తరగతి ఎం యాకూబ్ ,8వ తరగతి యు గోపీచంద్ 8వ తరగతి చదువుతున్నారు వీరు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికవడం పట్ల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూనెమ్ నరసింహారావు పిడి హరికృష్ణ పి ఈ టి గంగరాజు వార్డెన్ నాగేశ్వరరావు స్టాఫ్ సెక్రెటరీ శివప్రసాద్ పాఠశాల సిబ్బంది అభినందించారు

# నాలుగు బంగారు పతకాలతో మేఘన కాంతిప్రియ ప్రతిభ

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో అరుదైన ఘనత

**సారపాక, ప్రభాతవార్త:**

విద్యారంగంలో ప్రతిభ కనబరుస్తూ మొరంపల్లి బంజరకు చెందిన తాతిరెడ్డి మేఘన కాంతిప్రియ అరుదైన ఘనత సాధించారు. సారపాక వాసి అయిన ఆమె హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆంత్రోపాలజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన ఆమె 2026 స్నాతకోత్సవంలో ఒకేసారి నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు. పీజీ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచినందుకు యూనివర్సిటీ పీజీ టాపర్ మెడల్తో పాటు ప్రొఫెసర్ ఎల్.కె. మూర్తి మెడల్–ఫిజికల్ అండ్ ఆర్కియాలాజికల్ ఆంత్రోపాలజీ, అలుమ్ని మెడల్ ఫర్ సోషల్ ఆంత్రోపాలజీ, లేట్ నంపల్లి అశోక్ కుమార్ మెడల్–ఫీల్డ్‌వర్క్ డిసర్టేషన్స్ ఆమెకు లభించాయి. మాస్టర్స్ విద్యాభ్యాసంలో భాగంగా మేఘన కాంతిప్రియ 'ఎడ్యుకేషన్ అండ్



ఇంటర్‌జెనరేషనల్ చేంజెస్' అనే అంశంపై పరిశోధన చేశారు. విద్య, సమాజం, తరాల మధ్య చోటుచేసుకుంటున్న మార్పులను క్షేత్రస్థాయి అధ్యయనం ద్వారా పరిశీలిస్తూ ఆమె పరిశోధన కొనసాగించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ అనురాధ, స్నాతకోత్సవ ముఖ్య అతిథి, డీఆర్‌డీఓ మాజీ డైరెక్టర్ డాక్టర్ సమీర్ వి. కామత్ తదితరుల సమక్షంలో మేఘన కాంతిప్రియ ఈ పతకాలను అందుకున్నారు. మొరంపల్లి బంజరకు చెందిన తాతిరెడ్డి ధనలక్ష్మి మ్మ–గోవిందరెడ్డి దంపతుల కుమార్తె అయిన మేఘన కాంతిప్రియ కుటుంబం ప్రస్తుతం సారపాకలో నివాసం ఉంటోంది. ఒకేసారి నాలుగు బంగారు పతకాలు సాధించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు ఆమెను అభినందించారు. ఇదిలా ఉండగా, మేఘన కాంతిప్రియ ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోనే పీహెచ్‌డీ అభ్యసిస్తున్నారు. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌తో ఉన్న పిల్లలు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సామాజిక, విద్యా, కుటుంబపరమైన సవాళ్లపై ఆమె పరిశోధన చేస్తున్నారు. తల్లిదండ్రులు, గురువుల నుంచి నేర్చుకున్న విలువలు, నైతికతతో పాటు తాను అభ్యసించిన విద్యను సమాజ శ్రేయస్సుకు వినియోగించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.



# సారపాక ఫోటోగ్రాఫర్‌కు అరుదైన గౌరవం

## నాగేంద్ర ప్రసాద్‌కు 'భరత్ కళా పురస్కార్' బెస్ట్ ట్రెడిషనల్ ఫోటోగ్రాఫర్ అవార్డు

**సారపాక, ప్రభాతవార్త:**



ఫోటోగ్రఫీ రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న సారపాకకు చెందిన ఉదయ సాయి డిజిటల్స్ నాగేంద్ర ప్రసాద్కు ప్రతిష్టాత్మక 'భరత్ కళా పురస్కార్' లభించింది. హైదరాబాద్‌లో ఈ నెల 2, 3, 4 తేదీల్లో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ షోలో ఆయనకు బెస్ట్ ట్రెడిషనల్ ఫోటోగ్రాఫర్ అవార్డును అందజేయనున్నారు. సంప్రదాయ ఫోటోగ్రఫీ రంగంలో నాగేంద్ర ప్రసాద్ అందిస్తున్న సేవలు, ఆయన ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఫోటోగ్రఫీని కేవలం వృత్తిగా కాకుండా ఒక కళగా భావిస్తూ, సంప్రదాయ విలువలను కాపాడుతూ ఆయన చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. సారపాక ప్రాంతానికి చెందిన ఫోటోగ్రాఫర్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం పట్ల స్థానికులు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. నాగేంద్ర ప్రసాద్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షి స్తూ పలువురు అభినందనలు తెలిపారు.

# ఇంటింటికి పోస్టల్ సేవలు అందాలి

## ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ ఎస్పి వీరభద్ర స్వామి

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 1)**

ఏజెన్సీ గ్రామాల్లో ఇంటింటికి పోస్టల్ సేవలు అందాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరెండెంట్ వీరభద్ర స్వామి అన్నారు గురువారం దుమ్ముగూడెం గ్రామంలో నున్న సబ్ పోస్ట్ ఆఫీస్ నందు జరిగిన ఇంటింటికి పోస్టల్ ఖాతా కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు ఈ సందర్బంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో వున్న ప్రజలకు పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను గ్రామ సభలు ఏర్పాటు చేసి పోస్టల్ సేవలు వివరించాలని తెలిపారు అదేవిదంగా ప్రతి వ్యక్తికి గ్రామీణ పోస్టల్ ఇన్సూరెన్స్ చేసేలా కృషి చేయాలనీ అన్నారు గ్యాంగ్ ఇన్సూరెన్స్ పాలసీ 10 లక్షలు రూపాయలు గురుంచి ప్రజలకు వివరించాలని ప్రజలకు పోస్టల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఎస్ పి ఎం రవి కుమార్ సుదీర్ రవి పోస్టల్ బీపీఎం లు ఏబీపీఎం లు పాల్గొన్నారు.

# పిల్లలు ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

## దుమ్ముగూడెంలో పోషణ మాసోత్సవాలు

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 1)**



పిల్లలు ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని అంగన్వాడి సూపర్వైజర్లు తల్లులకు తెలిపారు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు దుమ్ముగూడెం మండలంలో దుమ్ముగూడెం సెక్టార్ లోనున్న పెద్దనల్లబెల్లి కోయ నరసాపురం గ్రామపంచాయతీలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు పిల్లలకు అక్షరాభ్యాసాలు అన్న ప్రసన్నలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు గర్భిణులు బాలింతలు చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారాన్ని అర్హత ఉన్న ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమం అనంతరం గర్భిణీలకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు అంగన్వాడి టీచర్లు లక్ష్మీ మ్మ భారతి వీరమ్మ రాధా సమ్మక్క రత్నావళి వీరమ్మ కోయనర్సాపురం సర్పంచ్ ఉపసర్పంచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణసాగర్‌లో ఘనంగా పరిశుభ్రత కార్యక్రమాలు

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ తాటి వాణి, ఉపసర్పంచ్ బి. మోహన్‌రావు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఐటీసీ అనుబంధ సంస్థల ప్రతినిధులు, గ్రామస్తులు శ్రమదానం చేసి గ్రామ పరిసరాలను పరిశుభ్రం చేశారు. వి.బి.జి. రామ్‌జీ ఆధ్వర్యంలో గ్రామ పటాన్ని రూపొందించి పరిశుభ్రత, పారిశుధ్యం, పరిసరాల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమానికి సంఘం కట్టుబడి ఉంది

**సూపర్ సీనియర్ పోలీసు అధికారులు**

**దంపతులకు ఘన సన్మానం**

ఖమ్మం అర్బన్,అక్టోబర్ 1(ప్రభాత వార్త )

విశ్రాంత పోలీసు అధికారుల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆత్మీయతకు ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. గురువారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఈఆర్ఆర్ రిసార్ట్స్ లో ఖమ్మం జిల్లా సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఆర్. రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి రుద్ర వెంకటనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 75 నుంచి 80 ఏళ్ల వయస్సు కలిగిన సూపర్ సీనియర్ విశ్రాంత పోలీసు అధికారులు, వారి సతీమణులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ ఆల్ పెన్షనర్స్ సంఘాల గౌరవాధ్యక్షుడు ఏర్నేని రామారావు మాట్లాడుతూ... వృద్ధాప్యంలో ఉన్న విశ్రాంత పోలీసు అధికారులను వారి జీవిత భాగస్వాములతో కలిపి సన్మానించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సూపర్ సీనియర్లలో ఆనందం, ఆత్మీయతను



పెంపొందిస్తాయని, భవిష్యత్తులోనూ కొనసాగించి ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

**ఆరోగ్యానికి ప్రాధాన్యత**

సంఘం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాలు సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని వక్తలు తెలిపారు. వయస్సు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి సభ్యుడు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సంఘ సభ్యుడు మరణించినప్పుడు వారి కుటుంబానికి రూ. 25,000 నగదు సహాయం అందిస్తూ, కష్టకాలంలో అండగా నిలుస్తున్నామని తెలిపారు. సభ్యుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాలకు భరోసా కల్పించడం సంఘం ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు. సంఘం గౌరవాధ్యక్షులు ఎస్. వి. ప్రతాపరెడ్డి, విశ్రాంత అదనపు ఎస్పీ; ముఖ్య సలహాదారు బిల్లా అశోక్ కుమార్, విశ్రాంత అదనపు ఎస్పీ; ఆర్. సాయి బాబా, విశ్రాంత అదనపు ఎస్పీ; వ్యవస్థాపక అధ్యక్షుడు హకీమ్; విశ్రాంత డీఎస్పీలు టి. ఈశ్వరయ్య, టి. సదానంద్ సింగ్, కె. నర్సయ్య, ఆకుల వెంకయ్య; విశ్రాంత ఇన్‌స్పెక్టర్ నాగయ్య; సంఘం ఉపాధ్యక్షులు ఎస్. సంజీవరావు, బి. నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. పోలీస్ శాఖలో విశిష్ట సేవలందించిన సూపర్ సీనియర్ విశ్రాంత పోలీసు అధికారులు, దంపతులను సన్మానించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ.. తమ సేవలను గుర్తించి దంపతులను కలిపి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. వయోభారంతో ఒంటరితనానికి గురవుతున్న వృద్ధులకు ఇలాంటి కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, భవిష్యత్తులోనూ మరిన్ని ఆత్మీయ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దివంగత ఐజీపీ బొమ్మకంటి శంకర్రావు ఐపీఎస్ స్మారకార్థం సంఘం కార్యాలయ నిర్మాణానికి ఆయన కుటుంబ సభ్యులు రూ. 30 లక్షల వరకు ఆర్థిక సహాయం ప్రకటించినందుకు, వారి కుటుంబానికి సంఘం ఏకగ్రీవంగా అభినందనలు తెలిపారు.




**ఖమ్మం టూ టౌన్,ఖమ్మం అర్బన్, ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ లుగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్లు**

ఖమ్మం క్రైం ప్రభాతవార్త



ఖమ్మం అర్బన్, ఖమ్మం ట్రాఫిక్, ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్లు జె. రామకృష్ణ, యం. నాగరాజు, కె. శివప్రసాద్లు బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# అధిక దిగుబడులకు కబడ్డీ పత్తి విత్తనం

ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 1: (ప్రభాతవార్త)

గురువారం నాడు తులసి సీడ్స్ వారి ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలం నాయకన్ గూడెం గ్రామంలోని లక్ష్మీ నారాయణ పత్తి పొలంలో కబడ్డీ పత్తి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనకు రెండు మండలాల పరిధిలోని సుమారు 10 గ్రామాల నుండి 200 మంది పత్తి రైతులు వచ్చి పత్తి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కంపెనీ ఏరియా మేనేజర్ టి. రమేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉన్నా కూడా కబడ్డీ పత్తి విత్తనం పెరుగుదల కానీ, కాపు లో కానీ రైతులందరికీ బాగుందని, అలాగే ప్రతి చెట్టుకి 90 నుంచి 110 కాయలు కాసాయని, తద్వారా రైతుకి పత్తిలో మంచి దిగుబడి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ పత్తిలో




దోమపోటు, రోగాలు చాలా తక్కువ వచ్చాయని ఇది అన్ని నేలల్లో, అన్ని వాతావరణ పరిస్థితులకు రైతులకు అనుకూలంగా ఉంటుందని, మరియు పత్తి తొందరగా రావడం వల్ల రెండో పంటకు కూడా కబడ్డీ పత్తి విత్తనం రైతులందరికీ అనుకూలమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు లక్ష్మీ నారాయణ పత్తి పంట బాగా సాగు చేసినందుకు గౌరవప్రదంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో తులసి సీడ్స్ ఏరియా మేనేజర్ టి. రమేష్, నరేష్, వీరన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషనల్ లిటరసీలో జిల్లాను అగ్రస్థానంలో నిలపండి

**జిల్లా విద్యాశాఖ అధికారిణి వాసంతి**

ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 1 ప్రభాత వార్త:




స్థానిక సైన్స్ మ్యూజియంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన గురువారం సెప్టెంబర్ నెల ఎఫ్ ఎల్ ఎన్ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిణి డి వాసంతి మాట్లాడుతూ.. పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ పెంచడం కోసం యుడైస్ వచ్చే సంవత్సరం జరగబోవు పరీక్షలో ర్యాంకు మెరుగుపరచడం కోసం ఈ సంవత్సరం రెండు ఐదు ఎనిమిది తరగతులపై దృష్టి పెట్టాలని వారికి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ పరిపాలన అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆమె సూచనలు ఇచ్చారు. జిల్లాలోని 81 మంది స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు ప్రాథమిక స్థాయి అకాడమిక్ పానెల్ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు ఇందులో పాల్గొన్నారు. సగటున మూడు మండలాలకు ఒక టీం చొప్పున 9 గత సెప్టెంబర్ మాసంలో సందర్శించిన పాఠశాల సందర్శన నివేదికలను వివరించారు. మొత్తం230 స్కూల్స్ ని సందర్శించారని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కూడా తమ పరిశీలన వివరాలను తెలియజేశారు. వారు పరిశీలించిన బోధనా అభ్యసన ప్రక్రియలను విద్యా ప్రమాణాలలో విద్యార్థుల ప్రగతిని వివరిస్తూ ఇంకా అభివృద్ధి చెందడానికి కావలసిన సూచనలను వివరించారు. జిల్లా జిల్లాలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు పరిశీలన సమయంలో నిర్వహించిన స్పాట్ అసెస్మెంట్ పరీక్షల్లో జిల్లా సగటు ఎలా ఉంది ఏ ఏ మండలాలు ఏ స్థాయిలో ఉన్నాయి అనే విషయాలను అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి వివరించారు. జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ సెల్ సభ్యులు శ్యామ్ లాల్, ప్రవీణ్ కుమార్, శ్రావణ్ కుమార్. సేవ్యా సబ్జెక్టు వారిగా విద్యా ప్రమాణాల స్థాయి పెంచుటకు కావలసిన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. విద్యార్థుల సగటు హాజరు శాతాన్ని పెంచాలని మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ సందర్శన సంఖ్యలను పెంచాలని వెనుకబడి ఉన్న విద్యా ప్రమాణాల పెంపు కొరకు కావలసిన కార్యాచరణ ప్రణాళిక మండలాల్లో కాంప్లెక్స్ వారిగా తయారు చేసుకోవాలని వారు సూచించారు. ఈ సమావేశంలో యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు మొక్కల పెంపకం లాబ్ మొదలగు అంశాలపై ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్ కుమార్ , ఎఫ్ ఏ ఓ ఎం శ్యామ్ సన్ గ, డి ఎస్ ఓ శ్రీనివాస్, జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ సెల్ సభ్యులు శ్యామ్ లాల్, ప్రవీణ్ కుమార్, శ్రావణ్ కుమార్. సేవ్యా పాల్గొన్నారు.

# విలువైన ఖనిజం లూటీ

**అక్రమ మైనింగ్ పై చర్యలేవి....?**

**సిపిఐ నేత బాగం హేమంతరావు**

**అక్రమ మైనింగ్ ప్రాంతాన్ని**

**పరిశీలించిన సిపిఐ బృందం**

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 1(ప్రభాత వార్త )

జిల్లాలో విలువైన బెరైటీస్ ఖనిజాన్ని కొందరు అక్రమార్కులు అక్రమంగా తరలిస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ఎటువంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుపుతుంటే మైనింగ్ అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల అర్బన్ పార్కు ప్రాంతంలో అక్రమ మైనింగ్ చేస్తున్న ప్రాంతాలను గురువారం సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా హేమంతరావు



మాట్లాడుతూ ఖనిజ తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, ఖనిజ తరలింపుకు ప్రభుత్వానికి పన్ను చెల్లించాలని ఇవేవి లేకుండానే ఖనిజాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని హేమంతరావు తెలిపారు. గతంలో కూడా సిపిఐ అక్రమ మైనింగ్కు వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పట్టపగలు బెరైటీస్ ఖనిజాన్ని వెలికితీసి లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుంటే అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని దీనితో అక్రమ మైనింగ్ మరింతగా పెరుగుతుందన్నారు. అక్రమ మైనింగ్కు రాజకీయ అండదండలు ఉన్నాయన్న ప్రచారం సాగుతుందన్నారు. అక్రమ మైనింగ్ ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్ను నిలువుదల చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, కూచిపూడి రవి, మేకల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు తాటి నిర్మల, వరదా నర్సింహారావు, చింతల రమేష్, మునిగె కోటేశ్వరరావు, మదుపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.




# సార్ ఇంకా సమయానికి రాలేరా

**ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన లోపం,**

**ప్రజల సహనానికి పరీక్ష,**

**కిలోమీటర్ల ప్రయాణం..గంటల నిరీక్షణ..**

**చివరకు "రేపు రండి" సమాధానం**

**- ప్రజాపాలన లక్ష్యానికి విరుద్ధంగా**

**మారుతున్న పరిస్థితులపై ప్రజల ఆవేదన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయాల్లో కొందరు అధికారులు,ఉద్యోగులు సమయానికి విధులకు హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ సేవల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి నిరీక్షి ంచి, చివరకు నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితులు చోటుచేసుకుం టున్నాయని బాధితులు చెబుతున్నారు.




పాల్వంచ, అక్టోబర్, 1 (ప్రభాత వార్త): ఉదయం కార్యాలయాల గేట్లు తెరుచుకోగానే ప్రజలు ఒక్కొక్కరుగా లోపలికి అడుగుపెడుతున్నారు. చేతిలో ఫైళ్లు, మనసులో ఆశలతో వచ్చిన వారు సంబంధిత అధికారులను కలుసుకునేందుకు వేచి చూస్తుంటారు. అయితే చాలాసార్లు వారికి వినిపించే మాట ఒక్కటే… "సార్ ఇంకా రాలేదు… కొద్దిసేపు వేచి ఉండండి."భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయాల్లో కొందరు అధికారులు, ఉద్యోగులు సమయానికి విధులకు హాజరు కాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సంక్షేమ పథకాల దరఖాస్తులు, ధ్రువపత్రాలు, ప్రజావాణి వినతులు, ఇతర ప్రభుత్వ సేవల కోసం వచ్చిన వారు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని చెబుతున్నారు.దూర గ్రామాల నుంచి తెల్లవారుజామునే బయలుదేరి వచ్చిన రైతులు, వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో పనులు పూర్తికాక నిరాశతో వెనుదిరుగుతున్నామని వాపోతున్నారు. ఒకే పని కోసం పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాపాలన లక్ష్యం ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించడమే. అయితే సమయపాలన లోపం కారణంగా ఆ లక్ష్యం దెబ్బతింటోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలంటే ప్రతి అధికారి, ఉద్యోగి కార్యాలయ సమయాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్యాలయాల్లో సమయపాలనపై పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను కఠినంగా అమలు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌కు ఉమ్మడి జిల్లా జట్టు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14, అండర్-17 బాల, బాలికల రెజ్లింగ్ ఎంపిక పోటీల్లో 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ బరువు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. అండర్-17 గ్రీకో రోమన్ విభాగంలోనూ క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు ఈ నెలాఖరులో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుంది. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బావుసింగ్, పీడీ మంజీలాల్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్‌రావు, ఎస్ఓ వెంకటనారాయణ, కోచ్ వై.జంపన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనకు నేడు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన

**టీయుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కమిటీ సభ్యులు మోదుగు ప్రభాకర్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్1 :



జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో నిర్వహించే నిరసనలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ సభ్యులు మోదుగు ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఐజెయు సంఘం జాతీయ కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ తీసుకున్నట్లు వెల్లడించారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీ ఉదయం 11 గంటలకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతోపాటు భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజక కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, రక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం ఐజెయు గళాన్ని బలంగా వినిపించాల్సిన అవసరం తలెత్తిందన్నారు. డిమాండ్ల సాధనకు జర్నలిస్టుల ఐక్యతతో ముందుకు కదలాలని అన్నారు. జిల్లాలోని టీయుడబ్ల్యూజె సభ్యులు తమ తమ కేంద్రాల్లో జరిగే నిరసనలో పాల్గొని జర్నలిస్టుల సత్తా చాటాలన్నారు. అక్టోబర్ 2 తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు భద్రాచలం, మణుగూరు,ఇల్లందు నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మన హక్కులు, భవిష్యత్తు, వృత్తి గౌరవం కోసం టీయుడబ్ల్యూజె నిర్వహించే నిరసనలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. హక్కుల సాధనే లక్ష్యంగా యూనియన్ నేషనల్ కౌన్సిల్ కమిటీ సభ్యులు బివి రమణారెడ్డి, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, జిల్లా కార్యదర్శి జునుమాల రమేష్ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జర్నలిస్టులకు ఆయన పిలుపునిచ్చారు.

## ఏఎస్సైలుగా గని, రఘురామ్‌రెడ్డికి పదోన్నతి అభినందించిన

**పాల్వంచ డీఎస్పీ సతీష్**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గని, రఘురామ్‌రెడ్డిలు ఏఎస్సైలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగా పోలీస్ శాఖలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ అంచెలంచెలుగా ఎదిగి ఏఎస్సైలుగా పదోన్నతి పొందడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తిస్తూ బాధితుల పట్ల మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాద పూర్వకంగా కలిసిన ట్రస్మా నాయకులు

పాల్వంచ,అక్టోబర్ 1 (ప్రభాత వార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. శంభు ప్రసాద్ను జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు,విద్యాభివృద్ధి,ప్రభుత్వ నిబంధనల అమలు,విద్యా రంగానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు.ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పి.రవికుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణ ప్రసాద్,పాల్వంచ ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు ముర్తుజా,ప్రధాన కార్యదర్శి మాస్టర్ మైండ్స్ రాజు,రాష్ట్ర సొంద సాహెబ్,సంయుక్త కార్యదర్శి నాగభూషణం, అలాగే జిల్లాలోని వివిధ విభాగాల నుంచి వచ్చిన పాఠశాలల కరస్పాండెంట్లు (నిర్వాహకులు) పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లగా,వాటిని సానుకూలంగా పరిశీలించి, విద్యాభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.శంభు ప్రసాద్ హామీ ఇచ్చినట్లు ట్రస్మా నాయకులు తెలిపారు.

## ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు సన్మానం సేవలను గుర్తించి ఘనంగా అభినందన

రుద్రంపూర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



సేవా అభియాన్‌లో భాగంగా ప్రజలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. గౌతమ్‌పూర్ గ్రామంలోని ఆయుష్మాన్ భారత్ పల్లె దవాఖానలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు వి. శారద, ఎల్. కౌసల్య, ఆశా కార్యకర్తలు ఎస్. సరోజ, ఎం. సరితలను సత్కరించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా అభియాన్‌లో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సొప్పరి క్రాంతి, గౌతమ్‌పూర్ 2వ వార్డు సభ్యుడు గుత్తుల తరుణ్, 11వ వార్డు సభ్యురాలు ఎర్ర ప్రియాంక, మల్లం అంజయ్య, శాంత వరలక్ష్మి తదితరులు పాల్గొని ఆరోగ్య సిబ్బందిని అభినందించారు.

## పెద్దమ్మతల్లికి వైభవంగా 108 సువర్ణ పుష్పాలతో పుష్పార్చన

పాల్వంచ,అక్టోబర్ 1, ప్రభాత వార్త:



శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతి, మంత్రపుష్పం,నివేదన తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ.విజయ్‌కుమార్, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గురువారం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక సువర్ణ పుష్పార్చన భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది.

# భగీరథ నీళ్లు లేక అల్లాడిపోతున్నాం

**నెలల నుంచి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం**

**ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించే అధికారులు లేరు**

**సైడ్ డ్రైనేజీ నిర్మాణంలో అలసత్వం ఏంటి...**

**ఆర్డబ్ల్యూఎస్ పి ఆర్ ఏ ఈ లను నిలదీసిన సర్పంచులు**

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 1

మిషన్ భగీరథ నీళ్ల లేక నెలల తరబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని...కనీసం నీళ్ల వాడుకోవటానికి కూడా లేకుండా ఉన్నాయని తిమ్మి నేనిపాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు ఆగ్రహ వ్యక్తం చేశారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ అధికారి మధుసూదన్ రావు అధ్యక్షతన సర్వసభ సమావేశంగురువారం నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని తి మ్మినేనిపాలెం, తిరుమలపురం బొప్పారం గాంధీనగర్ తదితర గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్ల రాక గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని ఇట్టి విషయాన్ని సంబంధిత





ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా కనీసం స్పందన కరువైందని ఆయా గ్రామాల సర్పంచులు మండల పరిషత్తులోసమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నిలదీశారు అంతేకాకుండా సిసి రోడ్లు పోశారు... సైడ్ డ్రైనేజీ నిర్మాణంలో అలసత్వం వహిస్తూ కనీసం ఆర్ అండ్ బి అధికారులు స్పందించడం లేదని ఆర్ అండ్ బి ఏ ఈ కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా కనీసం స్పందన కరువైందని చింతకాని సర్పంచ్ కిలారి మనోహర్ ఆర్ అండ్ బి ఏ ఈ పై మండిపడ్డారు సమాధానం చెప్పలేనోళ్ల సమావేశానికి ఎందుకు రావాలని ఏఈ నవీన్ ను నిలదీశారు దీంతో స్పెషల్ అధికారి జోక్యం చేసుకొని తక్షణమే మిషన్ భగీరథ నీళ్లను ఆ గ్రామాలకు అందించాలని పెండింగ్లో ఉన్న సైడ్ డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు ఈ సమావేశంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు తాసిల్దార్ కరుణశ్రీ మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నాగులవంచ సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు ఆయా గ్రామాల సర్పంచులు ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు





## విద్యార్థులకు, వృద్ధులకు సేవా కార్యక్రమాలు.



ఎర్రుపాలెం, అక్టోబర్ 1: ప్రభాతవార్త .

మండల పరిధిలోని వెంకటాపురం సర్పంచ్, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, లక్ష్మి దంపతుల మనుమడు, కృషివ్ రామ్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారి కృషివ్ రామ్



రెడ్డిని ఆశీర్వదిస్తూ, మీ సేవ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యరమల శ్రీనివాసరెడ్డి, మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కర్నాటి సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వెంకటాపురం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. మధిరలోని ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకు అన్నదానం నిర్వహించి, పండ్లు, మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రత్నమ్మ, వెల్లంకి నాగరాజు, ఆదరణ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు నిస్సి హరిణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వెన్నపూస కృష్ణారెడ్డి, నాయకులు వేముల వెంకటేశ్వరరావు, వెర్రు వెంకటేశ్వరరావు, బూసుపల్లి వెంకటరెడ్డి, మేకల రమేష్, ఉపాధ్యాయులు రామారావు, రవిసంతోషం, కవిత, లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

మధిర అక్టోబర్ 1 ప్రభాతవా ర్త

ప్రధానమంత్రి సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అర్హులైన వినియోగదారులకు రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ బండి శ్రీనివాసరావు కోరారు. గురువారం గురువారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ, రెడ్కో సంస్థ సంయుక్త సంబంధిత జాతీయ బ్యాంకు అధికారులతో కలిసి స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కుటుంబం సౌర విద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి జరుగుట వలన విద్యుత్తును పొదుపు చేయడమే కాకుండా విద్యుత్



వినియోగ ఖర్చులను తగ్గించుకోవచ్చని సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అర్హులైన వినియోగదారులకు రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. సోలార్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను విద్యుత్ సంస్థలు కొనుగోలు చేసే అవకాశం ఉండటంతో వినియోగదారులకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో అక్టోబర్ 3వ తేదీ వరకు అవగాహన, నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వినియోగదారులు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటో, విద్యుత్ బిల్లు, బ్యాంకు పాస్‌బుక్‌తో కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు మధిర డివిజన్ స్థానిక ప్రజాప్రతినిధులు, రెడ్ కో సంస్థ మరియు బ్యాంకు అధికారులు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

**రాజకీయ పార్టీలతో తహసిల్దార్ రాంబాబు**



మధిర అక్టోబర్ 1 ప్రభాతవార్త

తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల జాబితా ప్రక్రియ షెడ్యూల్ విడుదలఅయిందని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు డిప్యూటీ తాసిల్దార్ కరుణాకర్ తెలిపారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా కొత్తగా మార్చిన ఫారం18లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుతో పాటు అవసరమైన ధ్రువపత్రాలు, సర్టిఫికెట్ల ధృవీకరించిన కాపీలను సమర్పించాలని కోరారు. 2027 మార్చిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కొత్తగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అక్టోబర్ 15 పత్రికల్లో తొలి పునఃప్రచుర ణఅక్టోబర్ 25 - రెండో పునఃప్రచురణ,నవంబర్ 6 ఫారం18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ,నవంబర్ 20 - ముసాయిదా ఓటర్ల జాబితా ముద్రణ పూర్తి,నవంబర్ 25 - ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు - అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ,డిసెంబర్ 25 - క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం పూర్తి,డిసెంబర్ 30 - తుది ఓటర్ల జాబితా ప్రచురణ ఉంటుందని వెల్లడించారు. కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు..

## బాణాపురంలో ఘనంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



ముదిగొండ, ప్రభాత వార్త అక్టోబర్ 1 :

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో బాణాపురం గ్రామ పంచాయతీలో గురువారం శ్రమదానం నిర్వహించారు. సర్పంచ్ తేజావత్ సంధ్యా నాయక్ గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమదానం చేపట్టారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్, ఉప సర్పంచ్ వత్సవాయి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అబ్దుల్ రెహమాన్, మాజీ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, మరికంటి వీరబాబు, కర్నే లక్ష్మయ్య, వేముల ముత్తయ్య, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవంబర్ 19న సంక్షేమ పథకాలకు శ్రీకారం.

**.. ఖమ్మం టూ బోనకల్ ఫోర్ లైన్ రహదారికి నిధులు మంజూరు**

చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 1



కాంగ్రెస్ దివంగతనేత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం, ఐదు లక్షల రూపాయలు బీమా సౌకర్యం వంటి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టుతున్నారని మత్తేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ప్రత్యేక చొరువు చూపి కొన్ని కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు అంతేకాకుండా ఖమ్మం నుండి బోనకల్ వరకు నాలుగు లైన్ల రహదారికి నిధులు మంజూరు చేయడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు

## మధిర ఎంఈఓ గా చెరుపల్లి శ్రీహరి

మధిర అక్టోబర్ 1 ప్రభాతవార్త

మధిర మండల విద్యాశాఖ అధికారిగా మాటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న చెరుపల్లి శ్రీహరి ని నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి గురువారం ఉత్తర్వులు చేశారు. ఈయన నియామకం పట్ల ఉపాధ్యాయ సంఘాలు యూటీఎఫ్ పి ఆర్ టి యు నాయకులు అభినందనలు తెలిపారు.



# 3 నుంచి 46 ప్రసవాలకు..!



**గిరిజన గర్భిణులకు చర్ల సిహెచ్సి వరం**

**హైరిస్క్ కేసులకూ స్థానికంగానే చికిత్స**

**30 సాధారణ ప్రసవాలు.. 16 సిజేరియన్లు**

**56 కి.మీ. భద్రాచలం పరుగులు తగ్గేలా వైద్య సేవలు**

**కొత్తగూడెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
మారుమూల గిరిజన ప్రాంతమైన చర్లలో మాతా, శిశు వైద్య సేవలు గణనీయంగా బలోపేతమవుతున్నాయి. ఒకప్పుడు నెలకు కేవలం 3-4 ప్రసవాలు మాత్రమే జరిగే చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం నెలకు సుమారు 50 ప్రసవాలు జరిగే స్థాయికి సేవలు విస్తరించాయి. సెప్టెంబర్ లోనే 46 ప్రసవాలు జరగడం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. వీటిలో 30 సాధా రణ ప్రసవాలు, 16 సిజేరియన్ ప్రసవాలు ఉన్నాయి. అంతేకాకుండా 8 హైరిస్క్ కేసులకు సకాలంలో వైద్య సేవలు అందిం చారు. వీటిలో 4 ప్రీ ఎక్లాంప్సియా, ఒక ఎక్లాంప్సియా, ఒక అబ్రప్షియో ప్లాసెం టా, ఒక గ్రాండ్ మల్టీపారా, ఒక అబ్స్ట్రక్టెడ్ లేబర్ కేసులు ఉన్నాయి.

**56 కి.మీ. పరుగులు తగ్గేలా..**

చర్ల నుంచి భద్రాచలం సుమారు 56 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అత్యవ సర ప్రసూతి పరిస్థితుల్లో ప్రతి నిమిషం కీలకం. గతంలో హైరిస్క్ గర్భిణు లను దూరంలోని ఆసుపత్రులకు తరలిం చాల్సి న పరిస్థితి ఉండగా.. ప్రస్తుతం చర్ల లోనే అవసరమైన ప్రసూతి, సిజేరియన్ సేవలు అందుబాటులోకి రావడంతో గోల్డెన్ అవర్స్‌లోనే చికిత్స అందించే అవకాశం ఏర్పడింది.

**స్కానింగ్ సేవలు కూడా..**

చర్ల సిహెచ్సిలో టిఫా, ఏఎన్సి స్కానింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో గర్భిణు లకు అవసరమైన యాంటీనేటల్ పరీక్షలు, స్కానింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి న అవసరం తగ్గింది. ప్రస్తుతం ఒక గైనకాల జిస్ట్, ఒక అనస్థీషియాలజిస్ట్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన, ఒక పీడియాట్రిషియన్ రెగ్యులర్ ప్రాతిపదికన సేవలందిస్తున్నారు. వైద్యులు, నర్సింగ్, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమన్వయంతో సాధారణ ప్రసవాలు, సిజేరియన్లు, ట్యూబెక్టమీతో పాటు హైరిస్క్ కేసులను నిర్వహిస్తున్నారు.

**కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

చర్ల వంటి మారుమూల గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను బలోపేతం చేయడంపై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. వైద్యులు, సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతుల విషయంలో అవసరమైన సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. డిసిహెచ్‌ఎస్ డాక్టర్ జి. రవిబాబు పర్యవేక్షణ, సిహెచ్సి సూపరింటెండెంట్ డా. సాయి వర్ధన్ ఆధ్వర్యంలోని వైద్య, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషితో సేవలు విస్తరించాయని అధికారులు తెలిపారు.

**ప్రభుత్వ వైద్యంపై పెరుగుతున్న నమ్మకం**

ప్రసవాల సంఖ్య పెరగడంతో పాటు హైరిస్క్ కేసుల నిర్వహణ, సిజేరియన్ సేవలు, ట్యూబెక్టమీ, స్కానింగ్ సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం గిరిజన గర్భిణులకు వైద్య భరోసాను పెంచుతోంది. "దూరం తగ్గింది.. వైద్య భరోసా పెరిగింది" అన్నట్లుగా చర్ల సిహెచ్సిలో సేవల విస్తరణ మారుమూల ప్రాంత ప్రజలకు ఊరటనిస్తోంది. ఇటీవల 30 పడకల చర్ల ఆసుపత్రి భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ద్వారా ఆసుపత్రి సేవల గురించి తెలుసుకుని సిబ్బందిని అభినందించినట్లు అధికారులు తెలిపారు.

# పంట పోయింది.. పరిహారం మాయమైంది!

**నామమాత్రపు చెల్లింపులతో వ్యవహారం ముగించే ప్రయత్నమా?**

**25 ఎకరాల్లో పంట నష్టంపై అధికారుల దృష్టి**

**రైతుల నుంచి ఫిర్యాదు తీసుకుని.. శాస్త్రీయ నివేదిక ఆధారంగా చర్యలు**

**విత్తనాల నమూనాలు, పంట నష్టంపై సమగ్ర పరిశీలన**

**న్యాయం చేయాలని రైతుల డిమాండ్**

**సుజాతనగర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
పెట్టుబడి పెట్టి పంట కోసం ఎదురుచూసిన రైతుకు చేతికొచ్చింది నష్టం.. ఆ నష్టానికి పరిహారం వస్తుందని ఆశిస్తే నామమాత్రపు చెల్లింపులతోనే సరిపెట్టే ప్రయత్నాలు జరిగాయన్న ఆరోపణలు!

సుజాతనగర్ మండలం మాలబంజర్‌లో దాదాపు 25 ఎకరాల్లో పంట నష్టపోయినట్లు రైతులు చెబుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. జై జవాన్ జై కిసాన్ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ కంపెనీకి చెందిన విత్తనాల వల్లే పంట నష్టపోయిందని రైతులు ఆరోపిస్తుండగా.. తమకు జరిగిన వాస్తవ నష్టానికి తగిన పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో రైతుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన అధికారులు.. విత్తనాలు, పంట నష్టంపై శాస్త్రీయంగా పరిశీలించి, సైంటిఫిక్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**25 ఎకరాల్లో పంట నష్టం**

మాలబంజర్‌లో పలువురు రైతులు సాగు చేసిన పంట ఆశించిన స్థాయిలో దిగుబడి ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. విత్తనాలు వేసిన తర్వాత పంట ఎదుగుదలలో లోపాలు కనిపించాయని, చివరకు పంట తీవ్రంగా దెబ్బతిందని రైతులు చెబుతున్నారు. దీంతో విత్తనాల కొనుగోలు, సాగు, ఎరువులు, పురుగుమందులు, కూలీలకు చేసిన ఖర్చులు వృథా అయ్యాయని వాపోతున్నారు.

దాదాపు 25 ఎకరాల్లో నష్టం జరిగినట్లు రైతులు పేర్కొంటున్నారు.

**పరిహారం పేరుతో నామమాత్రపు చెల్లింపులా?**

పంట నష్టంతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు దళారుల ద్వారా నామమాత్రపు మొత్తాలను చెల్లించి రాజీ చేయించే ప్రయత్నాలు జరిగాయని రైతులు ఆరోపిస్తున్నారు. వాస్తవంగా తమకు జరిగిన నష్టంతో పోలిస్తే ఆ మొత్తాలు ఏమాత్రం సరిపోవని వారు అంటున్నారు.

రైతు పెట్టుబడి, సాగు ఖర్చులు, ఆశించిన దిగుబడి.. అన్నింటినీ పరిగణనలోకి తీసుకోకుండా కొంత మొత్తాన్ని చెల్లించి వ్యవహారాన్ని ముగిస్తే తమకు న్యాయం ఎలా జరుగుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**ఫిర్యాదు తీసుకున్న అధికారులు**

రైతులు తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు.. పంట నష్టానికి అసలు కారణాన్ని శాస్త్రీయంగా నిర్ధారిస్తామని తెలిపారు. విత్తనాల నాణ్యతపై వచ్చిన ఆరోపణలు, పంట నష్టానికి గల కారణాలను పరిశీలించి శాస్త్రీయ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

**నమూనాల పరీక్షతో అసలు విషయం తేలేనా?**

విత్తనాల నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించడం ఈ వ్యవహారంలో కీలకంగా మారింది. విత్తనాల్లో నాణ్యతా లోపం ఉందా? పంట నష్టానికి అదే కారణమా? లేక ఇతర కారణాలున్నాయా? అనే అంశాలు పరీక్షల్లో తేలాల్సి ఉంది.

శాస్త్రీయ నివేదికలో విత్తనాల నాణ్యతలో లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే.. బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**రాజీ కాదు.. పూర్తి న్యాయం కావాలి**

తమకు జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి, న్యాయమైన పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నామమాత్రపు చెల్లింపులతో వ్యవహారం ముగించకుండా.. ప్రతి రైతుకు జరిగిన నష్టాన్ని విడివిడిగా అంచనా వేయాలని కోరుతున్నారు.

అలాగే విత్తనాల విక్రయం, నాణ్యత, సరఫరా తదితర అంశాలపై కూడా అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**రిపోర్టుపైనే రైతుల ఆశలు**

ఇప్పటికే ఫిర్యాదు స్వీకరించిన అధికారులు శాస్త్రీయ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించడంతో.. ఇప్పుడు రైతుల దృష్టి ఆ నివేదికపైనే ఉంది. రైతుల ఆరోపణలకు శాస్త్రీయ పరీక్షలు ఏ మేరకు బలం చేకూరుస్తాయి? పంట నష్టానికి అసలు కారణం ఏమిటి? బాధ్యులు ఎవరైనా ఉంటే చర్యలు ఉంటాయా? రైతులకు తగిన పరిహారం అందుతుందా? అన్న ప్రశ్నలకు అధికారిక నివేదికే సమాధానం చెప్పాల్సి ఉంది.



పంట నష్టంతో రైతు నష్టపోయాడు.. ఇప్పుడు న్యాయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఫిర్యాదు స్వీకరణతో ప్రక్రియ మొదలైన నేపథ్యంలో.. శాస్త్రీయ నివేదికను త్వరగా వెలువరించి, వాస్తవాలు తేల్చి రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# పోలీస్ కొలువుల కోసం.. ఉచిత శిక్షణ

**200 మంది అభ్యర్థులకు 60 రోజులపాటు శిక్షణ**

**పోలీస్-సింగరేణి సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభం**

**లక్ష్యంపై దృష్టి సారించాలి: ఎస్పీ రోహిత్ రాజు**




**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ, సింగరేణి సంస్థ సంయుక్తంగా అందిస్తున్న ఉచిత శిక్షణ తరగతులు గురువారం కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన 200 మంది ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు 60పని దినాలపాటు శిక్షణ అందించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. పోలీస్ ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్న వారు క్రమశిక్షణతో చదువుతూ నిరంతరం సాధన చేయాలని సూచించారు. పోటీ పరీక్షల్లో ప్రశ్నలను సరిగ్గా అర్థం చేసుకోవడంతో పాటు సమయపాలనతో సమాధానాలు రాసే నైపుణ్యాన్ని పెంపొందిం చుకోవాలని అన్నారు.



**60 రోజులపాటు నాణ్యమైన శిక్షణ**

వివిధ అంశాల్లో నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందించేలా ఏర్పాట్లు చేశారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. ఆర్ఐ ఆపరేషన్స్ బి.రవి శిక్షణ కార్యక్రమానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.

**లక్ష్యాన్ని సాధించాలి**

పట్టుదలతో చదివి, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే పోలీస్ ఉద్యోగాన్ని సాధించవచ్చని ఎస్పీ తెలిపారు. శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ అధ్యాపకుల సూచనలను పాటించాలని అభ్యర్థులకు సూచించారు. అందుబాటులోకి వచ్చిన ఉచిత శిక్షణ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సింగరేణి వెల్ఫేర్ డీజీఎం సునీల్‌కుమార్, ఆర్ఐ ఆపరేషన్స్ బి.రవి, అధ్యాపకులు, పోలీస్ అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించడం మన బాధ్యత



**కుటుంబ సభ్యులు సమయం కేటాయించాలి: అదనపు కలెక్టర్ విద్యాచంద**

**కొత్తగూడెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను గురువారం కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎం. విద్యాచంద, డీఆర్వో పద్మావతి, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డీపీఓ అనూష తదితరులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన, కేక్ కటింగ్‌తో పాటు తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ-సంక్షేమ చట్టం-2007 పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాచంద మాట్లాడుతూ కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేసిన వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. అర్హులైన వయోవృద్ధులకు పెన్షన్లు అందించడంతో పాటు బ్యాంకులు, ఆసుపత్రుల్లో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీఆర్వో పద్మావతి మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, పోషణ భృతి ఇవ్వకపోవడం, ఆస్తులు లాక్కొని ఇంటి నుంచి వెళ్లగొట్టడం వంటి ఘటనలపై ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. చట్టం ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మండలంలో వయోవృద్ధుల విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వారి అనుభవాలు భవిష్యత్ తరాలకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ కుటుంబ సభ్యులు వృద్ధ తల్లిదండ్రులతో సమయం గడపాలని సూచించారు. జిల్లాలో ఏడు వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్నామని, వృద్ధుల కోసం డే కేర్ సెంటర్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహాయం కోసం 14567 వయోవృద్ధుల హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమానికి సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సన్మానించారు. హెల్త్ ప్రోగ్రామ్ అధికారి దినేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగ డెత్ సర్టిఫికెట్ వ్యక్తిగత విషయాలు ఎలా అవుతాయి..??

**అప్పులు ఇస్తే అక్రమంగా ఆస్తులు బదిలాయించుకుంటారా..??**

**లేని ఖిఖిబంధం"ను సృష్టించి.. బ్రతికి ఉన్న బంధాలను చంపేస్తారా..!!**

**పెద్దరికం మాటను వక్రదారిలో వెళ్లడం సరైన "బంధ"మేనా..?**

**ఇదేనా నిజమైన "క" ఇజం**

**ఇల్లందు అక్టోబర్ 01, ప్రభాతవార్త :**




బతికున్న వ్యక్తిని మృతిచెందినట్లుగా చూపిస్తూ నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించడం, ఆ పత్రాల ఆధారంగా ఆస్తుల బదిలీకి ప్రయత్నించారనే ఆరోపణలు ఇల్లెందులో చర్చనీయాంశంగా మారాయి. ఒక వ్యక్తికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఆస్తి వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో దీనిని కేవలం 'వ్యక్తిగత విషయం'గా పరిగణించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అప్పు ఇచ్చిన వ్యక్తి అప్పు తిరిగి చెల్లించలేదనే కారణంతో అతడిని ప్రభుత్వ రికార్డుల్లోనే లేనివాడిగా చూపించే ప్రయత్నం జరిగిందనే ఆరోపణలు నిజమైతే, ఇది వ్యక్తిగత వివాదాన్ని మించి ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయతకు సంబంధించిన అంశంగా మారుతుందని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా మరణ ధ్రువీకరణ పత్రం వంటి కీలక ప్రభుత్వ పత్రం ఎలా జారీ అయింది? దానికి ఆధారాలుగా ఏ పత్రాలను సమర్పించారు? వాటిని ఎవరు పరిశీలించారు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉందని కోరుతున్నారు.

**ఇదేనా నిజమైన 'క' ఇజం..?**

ఒకవైపు జరిగిన వ్యవహారాన్ని సమర్థిస్తూ మాట్లాడటం, మరోవైపు తప్పిదాలపై ప్రశ్నలు వచ్చినప్పుడు దానిని వ్యక్తిగత వ్యవహారంగా కొట్టిపారేయడం సరికాదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అప్పు ఇచ్చిన వారు ఎంత దగ్గరి వారైనా, బంధుత్వం లేదా పరిచయం ఎంత ఉన్నా చట్టబద్ధమైన విధానాలను పక్కన పెట్టి సమస్యను పరిష్కరించుకోవడం సమర్థ నీయం కాదని అంటున్నారు.

# ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎస్ఐఆర్!




**ఇంటింటికీ వెళ్లి నోటీసులు.. పత్రాల సేకరణ**

**అత్యవసర విచారణలు ఆన్‌లైన్‌లోనే**

**ఫారం6లో డిక్లరేషన్ తప్పనిసరి.. పార్టీలకు ఫారం6,7,8 వివరాలు**

**కొత్తగూడెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
ఎస్ఐఆర్2026 ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. ఐడీఓసీ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు.

కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారికి సంబంధించిన ఫారం6లో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సుదర్శన్‌రెడ్డి సూచించారు. అలాగే ఫారం6, 7, 8కు సంబంధించిన వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశ నిబంధనల ప్రకారం జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు అంశంపైనా సీఈఓ సూచనలు చేశారు. ఓటర్ల అర్హత పరిశీలనలో 31102026ను కటాఫ్ తేదీగా పరిగణించాలని తెలిపారు. అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.



వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నోటీసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో కలిపారు.. డబుల్ బెడ్ రూమ్ గృహాల నుంచి తప్పించారా?

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల డ్రాలో విలీన డివిజన్లకు చోటివ్వాలి...**

**కార్పొరేషన్‌లో కలిసిన.. గృహాల జాబితాలో ఎందుకు లేరు?**

**21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి డిమాండ్**

**సుజాతనగర్ అక్టోబర్ 1 ప్రభాతవార్త**
కార్పొరేషన్‌లో విలీనం చేసినప్పుడు భాగస్వామ్యం కల్పించి.. పేదలకు ఇళ్ల కేటాయింపు సమయంలో మాత్రం పక్కన పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలు కొత్తగూడెం కార్పొరేషన్‌లో విలీనమై నాలుగు డివిజన్లుగా ఏర్పడినప్పటికీ.. ఇటీవల నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఆయా డివిజన్ల పేదలకు అవకాశం కల్పించలేదని 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి పేర్కొన్నారు. ఇంటి స్థలం లేని అర్హులైన పేదలను తదుపరి డ్రాలో చేర్చి గృహాలు కేటాయించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

**నాలుగు డివిజన్లకు అవకాశం ఏదీ?**

ఏడు గ్రామపంచాయతీలు కార్పొరేషన్‌లో విలీనమైన అనంతరం అవి నాలుగు డివిజన్లుగా ఏర్పడ్డాయని శ్రావణి తెలిపారు. ప్రస్తుతం ఈ



ప్రాంతాల ప్రజలు కొత్తగూడెం కార్పొరేషన్‌లో భాగంగా ఉన్నారని, అలాంటప్పుడు గృహ పథకాలలోనూ వారికి సమాన అవకాశం కల్పించాల్సి ఉందన్నారు.ఇటీవల కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో సుజాతనగర్‌కు చెందిన నాలుగు డివిజన్ల ప్రజలకు అవకాశం లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

**గతంలోనూ పరిమితంగానే ఇళ్లు**

సుజాతనగర్ మండలం గతంలో 20 గ్రామపంచాయతీలుగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూమి అందుబాటులో లేకపోవడంతో సుజాతనగర్‌లో 10 ఇందిరమ్మ ఇళ్లు, గరిబ్‌పేటలో 20 ఇళ్లు మాత్రమే నిర్మించినట్లు శ్రావణి తెలిపారు. ప్రస్తుతం కార్పొరేషన్‌లో విలీనమైన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ఇంటి స్థలం లేని పేద కుటుంబాలను గుర్తించి గృహ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించాలని కోరారు.

**పారదర్శకంగా అర్హుల ఎంపిక**

విలీన డివిజన్లలో ఇంటి స్థలం లేని పేదల వివరాలను అధికారులు సేకరించి, అర్హతలను పరిశీలించాలని శ్రావణి సూచించారు. ఇటీవల జరిగిన ఎంపికలో అవకాశం దక్కని అర్హులను తదుపరి డ్రాలో చేర్చాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హతే ప్రామాణికంగా ఉండాలని, పారదర్శక విధానంలో డ్రా నిర్వహించి గృహాలు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.

**ఇందిరమ్మ ఇళ్లలోనూ అవకాశం కల్పించాలి**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పథకంలోనూ విలీన డివిజన్ల పేదలకు సమాన అవకాశాలు కల్పించాలని శ్రావణి కోరారు. కార్పొరేషన్‌లో భాగమైన ప్రజలకు ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విలీనమైన నాలుగు డివిజన్లలోని అర్హులైన పేదలకు తదుపరి గృహాల డ్రాలో అవకాశం దక్కుతుందా? ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## బీజీ కొత్తూరులో సామూహిక అక్షరాభ్యాసం



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 1:**

మొండికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని బీజీ కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం నలుగురు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజీ కొత్తూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వార్డు సభ్యురాలు కొల్లు మంగమ్మ, ఐకేపీ అధ్యక్షురాలు అఖటి శ్రీలత కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అంగన్‌వాడీ టీచర్లు ఏ.శైలజ, ఎన్.హంసవేణి, ఎం.చిట్టి, పి.లత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్య అతిథులు, తల్లులు, గర్భిణీలు, గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. పోషణ మహోత్సవం ద్వారా చిన్నారుల్లో విద్య, పోషకాహారం, ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు తల్లిదండ్రుల్లోనూ చైతన్యం కల్పించడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, గర్భిణీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నియమనిష్టలతో దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

**పాల్వంచ, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో ప్రశాంతంగా జరుపుకోవాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు కోరారు. పాల్వంచలోని శివనగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ దుర్గాసేవా సమితి ఆధ్వర్యంలో, భజన మందిరం రామాలయం వద్ద జై దుర్గాభవాని ఆధ్వర్యంలో నిర్వహించిన కర్ర పూజ కార్యక్రమాల్లో కొత్వాల ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాతను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరికీ సుఖసం తోషాలు, శుభాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో వైద్యులు కిరణ్, దేవరకట్ల శంకర్ రావు, దేవరకట్ల విజయలక్ష్మి, కార్పొరేటర్ సీరపు సుగుణ, నిర్వాహకులు సంతోష్‌రెడ్డి (బబ్లూ), చింతా నాగరాజు, ధన్‌రాజ్, కేశబోయిన కోటేశ్వరరావు, చిప్పా పెద్దసత్యం, చిప్పా చిన్నసత్యం, గణేష్, బాలకృష్ణ, సాయి కృష్ణ, పవన్ కళ్యాణ్, భార్గవ్, జంపన్న, యండి. యూనస్, బాబా, ఫయాజ్, చిలకా రాహుల్, వేణు, మనీశ్వరరావు, కార్తీక్ పాల్గొన్నారు.

## తీరుమార్చుకోని కార్యదర్శులు..

### ...కార్యదర్శి గైర్హాజరుపై అధికారుల భిన్న ప్రకటనలు..

### .సెలవులో ఉన్నారా.. అనుమతితో వెళ్లారా?

**ములకలపల్లి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

కార్యదర్శుల ఇష్టారాజ్యం శీర్షికన ప్రభాతవార్తలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఎంపీడీఓ సత్యనారాయణ గురువారం పుసుగూడెం, వికే రామవరం పంచాయతీ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పుసుగూడెం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీడీఓ సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు తెలిసింది. వికే రామవరం పంచాయతీ కార్యాలయానికి వెళ్లగా కార్యదర్శి సంజీవరావు విధులకు హాజరుకాలేదని గుర్తించారు. ఎంపీడీఓ కార్యదర్శిని ఫోన్‌లో వివరణ కోరినట్లు సమాచారం. కార్యదర్శి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, పంచాయతీ పరిధిలోని తన వ్యవసాయ క్షేత్రాల పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారని సర్పంచ్ ఎంపీడీఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై ఎంపీడీఓ సత్యనారాయణను ప్రభాతవార్త వివరణ కోరగా.. తాను తనిఖీకి వెళ్లిన సమయంలో కార్యదర్శి కార్యాలయంలో లేరని, సెలవు కూడా పెట్టలేదని తెలిపారు. ఫోన్‌లో కార్యదర్శితో మాట్లాడగా ఎంపీఓ అనుమతి తీసుకుని వెళ్లినట్లు చెప్పారని వివరించారు. మరుసటి రోజు కూడా ఇదే విధంగా విధులకు గైర్హాజరైతే ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీఓ తెలిపారు. ఎంపీఓ రమేష్‌ను వివరణ కోరగా.. కార్యదర్శి సెలవులో ఉన్నారని తెలిపారు. దీంతో కార్యదర్శి గైర్హాజరుపై ఇద్దరు అధికారుల నుంచి భిన్నమైన వివరణలు రావడం చర్చనీయాంశంగా మారింది. కార్యదర్శి సెలవులో ఉంటే ఆ విషయం ఉన్నతాధికారి అయిన ఎంపీడీఓకు తెలియకుండా ఎలా ఉంటుందన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. గైర్హాజరును సెలవుగా పేర్కొంటున్నారంటూ స్థానికుల్లో చర్చ జరుగుతోంది. కార్యదర్శి విధులకు హాజరుకాని అంశంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

## రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**.పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 01.**

మండల పరిధిలోని బొమ్మరాజు పల్లి రెవిన్యూ గ్రామంలో భూభారతి లో భాగంగా అధికారులు చేపడుతున్న రీ సర్వే ను తహసిల్దార్ ఆప్కా రమేష్ గురువారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సర్వే సిబ్బందికి సూచించారు. రైతులు అధికారులు చేపడుతున్న ఈ సర్వేకు సహకరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రీ సర్వే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని భవిష్యత్తులో సరిహద్దు తగాదాలు లేకుండా గ్రీన్ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక రైతుకు సంబంధించిన భూమికి శాశ్వత హద్దులు గుర్తించడం వలన భవిష్యత్తులో ఎటువంటి భూ సమస్యలు తలెత్తకుండా సర్వే ఉపయోగపడుతుందన్నారు. స్థానిక రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు చేపడుతున్న సర్వేలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, బీటు అధికారి ప్రవళిక, సర్వేయర్ నరేష్, బోడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు స్మార్ట్ రేషన్ కార్డులు, చెక్కుల పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 01:**

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సీ ఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మణుగూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని 14 గ్రామ పంచాయతీల అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు, 33 మందికి కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసాగా ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ రామారావు, ఎంపీడీవో శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, సివిల్ సప్లై అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం

**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 01:**

పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా అశ్వాపురం మండలం మల్లెలమడుగు 1 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఇద్దరు గర్భిణీలకు ఘనంగా శ్రీమంతం వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లెలమడుగు గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నరసింహారావు పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణీలకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు లభించే ఆహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని, ముఖ్యంగా చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. గర్భిణీల ఆరోగ్యం, శిశువు ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రెడ్డి అరుణ, ఆశా వర్కర్ ఎం. సుశీల, మండల ఎంఎంఎస్ అధ్యక్షురాలు కుంజ సునీత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 1:**

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బుడుగు బజార్‌కు చెందిన రాంపూడి నాగమణికి రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ ను ఎమ్మెల్యే, పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఈ ఎల్ఓసీని అందించారు. వైద్య చికిత్సకు అవసరమైన భారీ ఖర్చును భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నాగమణి కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడనుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరికీ వైద్య చికిత్స నిలిచిపోకూడదనే ఉద్దేశంతో అర్హులైన వారికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్ఓసీ మంజూరుకు చొరవ చూపిన ఎమ్మెల్యే పాయంకు నాగమణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశానికి ఆదర్శంగా ఎదగాలి



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 01:**

జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సేవాభావం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని రామచంద్రాపురం సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి అన్నారు. మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని రామచంద్రాపురం ఎం.పీ.యూ.పీ.ఎస్. పాఠశాలలో సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు స్వచ్ఛత పోస్టర్స్ తయారీ, గాంధీజీపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి మాట్లాడుతూ విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన, దేశభక్తి, సేవాభావం, శాంతి మార్గం, గాంధీజీ ఆశయాల పట్ల నిబద్ధత పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. చిన్ననాటి నుంచే మంచి విలువలను అలవర్చుకుంటే భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని అన్నారు. గాంధీజీ మనకు ఇచ్చిన గొప్ప సందేశం సత్యం, అహింస అని, ఆయన చూపిన మార్గంలో విద్యార్థులు ముందుకు సాగితే సమాజంలో మంచి మార్పు తీసుకురాగలరని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను, ప్రతిభను చాటుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్పంచ్ అభినందించి, ప్రశంసాపత్రాలు బహుమతులు అందజేశారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాంటి సృజనాత్మక, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి లాభాలు ప్రకటించి 40 శాతం బోనస్ ఇవ్వాలి



**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాలను వెంటనే ప్రకటించి, శాశ్వత కార్మికులకు 40 శాతం, కాంట్రాక్టు కార్మికులకు 10 శాతం బోనస్ ఇవ్వాలని జీఎల్‌బీకేఎస్-ఐఎఫ్‌టీయూ జనరల్ సెక్రటరీ జె.సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారం ఇల్లందులోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జీఎల్‌బీకేఎస్) ఇల్లందు బ్రాంచి కమిటీ సమావేశం కొప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించి కార్మికులపై పనిభారం పెంచి ఉత్పత్తి సాధిస్తున్న యాజమాన్యం, ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నా వార్షిక లాభాలను ప్రకటించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సింగరేణి లాభాల్లో కార్మికుల శ్రమ కీలకమని పేర్కొంటూ, సుమారు 40 వేల మంది గని కార్మికులతో పాటు 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులు సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అందువల్ల లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు కూడా 10 శాతం బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల బోనస్ కోసం ఐఎఫ్‌టీయూ గతంలో పోరాటాలు నిర్వహించిందని, 2023 నవంబర్‌లో అన్ని కార్మిక సంఘాలతో కలిసి జాయింట్ లెటర్ ఇచ్చి బోనస్ సాధించామని గుర్తుచేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే వార్షిక లాభాలను ప్రకటించి, కార్మికులందరికీ న్యాయమైన వాటా కల్పించాలని ఆయన కోరారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కె.సారంగపాణి, రాసుద్దిన్, ప్రసాద్, నాగేశ్వరరావు, బయ్యా వరప్రసాద్, రావూరి ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మారకద్రవ్యాల పై అప్రమత్తంగా ఉండాలి



**గుండాల, అక్టోబర్ 1ప్రభాతవార్త :**

డ్రగ్స్, గంజాయి, మారకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలని గుండాల సీఐ తిరుపతి అన్నారు. మండల పరిధిలోని ఏకలవ్య మోడల్ స్కూల్ లో విద్యార్థుల తో అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని,విద్యార్థులతో సిఐ మాట్లాడుతూ పాఠశాల లో క్రమశిక్షణ, సోదరభావం, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థుల ఇతర విషయాల్లో కాకుండా విద్య పై దృష్టి పెట్టాలని, గొడవల్లో తల దూర్చవద్దని. సిగరెట్, గుట్కా, మద్యం, మాదక ద్రవ్యాలు వంటి వాటి జోలికి వెళ్ళొద్దని. అవి తమ భవిష్యత్తు ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ ప్రాంత కట్టుబాట్లకు అనుగుణం గా నడుచుకోవాలని, లోకల్ వాళ్ళతో సన్నిహితంగా మెలగాలని సూచించారు. ఎవరైనా చట్టానికి విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా

**టేకులపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

మండలంలోని 36 గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా భద్రత కల్పించే ఉద్దేశంతో ఎంపీడీవో టేకులపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో జి ఏ జి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో సులానగర్ వివో పరిధిలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాంపు ఏర్పాటు చేశారు పోస్టల్ శాఖ అధికారులు బీమా పాలసీ ప్రయోజనాలు నమోదు విధానం ఇతర వివరాలను సిబ్బందికి వివరించారు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రమాద బీమా పాలసీ పొందేందుకు ముందుకు రావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ పీ ఓ యాకయ్య, మేనేజర్ శరత్ చంద్ర ఎంఓ అబ్దుల్ తో పాటు పోస్టుమాస్టర్లు శ్రీరాములు, హాసిం, శ్రీను, బాబురావు, రాగ సుధా, హర్షిత, మహేష్, శివ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం



**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు గురువారం వై.సి.ఓ.ఏ క్లబ్‌లో ప్రారంభమయ్యాయి. సేవా అధ్యక్షురాలు వి. రమ వివిధ శిక్షణా విభాగాలను ప్రారంభించారు. అనంతరం కుట్టుపని, సౌందర్య సంరక్షణ, వస్త్రాల రూపకల్పన, మగ్గం తదితర శిక్షణా కేంద్రాలను పరిశీలించారు. నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు స్వయం ఉపాధి పొందేలా ఉచిత శిక్షణ అందిస్తున్నామని రమ తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా జీఎం వి. కృష్ణయ్య, డీజీఎం (వ్యక్తిగత) అజ్మీర తుకారం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, సేవా కార్యదర్శి సులక్షణ, సమన్వయకర్త బి. సాంబయ్య, అధికారులు, ఉద్యోగులు, సేవాసమితి సభ్యులు, శిక్షకులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ కూరగాయల మార్కెట్‌కు నూతన కమిటీ

**ఇల్లందు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ కూరగాయల మార్కెట్ వ్యాపారుల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మార్కెట్ వ్యాపారుల పరస్పర సమ్మతితో జరిగిన సమావేశంలో ఎస్.కె. గౌస్ అధ్యక్షుడిగా, నారాయణలోద్ ప్రధాన కార్యదర్శిగా, పెండ్యాల హరికృష్ణ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.పాత కూరగాయల మార్కెట్ శిథిలావస్థకు చేరడంతో అదే ప్రాంతంలో నూతన మార్కెట్ నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య నిధుల మంజూరుకు కృషి చేశారని వ్యాపారులు తెలిపారు. నూతన మార్కెట్ నిర్మాణం పూర్తయిన అనంతరం గదుల కేటాయింపులకు సంబంధించి ఏర్పడిన సమస్యలను కూడా ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించుకున్నామని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఆధ్వర్యంలో మార్కెట్ వ్యాపారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యాపారులందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మార్కెట్ వ్యాపారుల అభిప్రాయం మేరకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మున్సిపల్ కమిషనర్ ఎస్. సందీప్, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజులను కమిటీలో సభ్యులుగా కొనసాగించాలని కోరినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నియామక పత్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్‌కు అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.మార్కెట్ వ్యాపారుల సమస్యలను సమన్వయంతో పరిష్కరించడంతో పాటు మార్కెట్ అభివృద్ధి, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, కమిషనర్ ఎస్. సందీప్, కౌన్సిలర్ ఎం.డి. జాఫర్, పట్టణ కాంగ్రెస్ నాయకుడు మేకల శ్యామ్ మాదిగ, మున్సిపల్ అధికారులు, మార్కెట్ వ్యాపారులు పాల్గొన్నారు.






## ఘనంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం...

**ఇల్లందు,అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

పట్టణంలోని 24 ఏరియా సెంటర్ లో గురువారం శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏరియా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముందు పాల కర్ర నాటి ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమం చేయడం సిద్ధాంతం ఈ కార్యక్రమం ని ఏరియా ఆడపడుచులు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 24 ఏరియాలో గత ఏడాది నుండి ప్రారంభమైన ఈ శరన్నవరాత్రి ఉత్సవ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది అదే స్ఫూర్తితో రెండో ఏడాది సైతం భక్తులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో నవరాత్రి ఉత్సవాలను సైతం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ప్రతిభావంత విద్యార్థినికి సింగరేణి ప్రోత్సాహం



**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

సింగరేణి ఉద్యోగుల పిల్లల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న తిక్క హాసినికి రూ.16 వేల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెక్కును ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య అందజేశారు. విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రతిభ కొనసాగిస్తే తదుపరి సంవత్సరాల్లోనూ మెరిట్ ఉపకార వేతనం ద్వారా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీజీఎం అజ్మీర తుకారం, క్లర్క్ రవి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలి

**గుండాల అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



గుండాల మండల కేంద్రంలో గ్రంథాలయం నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మణుగూరు క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె ఖదీర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గుండాల మండల కేంద్రం లో నూతనంగా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మా ప్రాంత ఏజెన్సీ గిరిజన ప్రజలు జిల్లా కేంద్రానికి 70 కిలోమీటర్స్ దూరం లో ఉంటుంది అని తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్దమవుతున్న విద్యార్థులకు దూర భారం ఉండటం మూలాన గ్రంథాలయము లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని మా ప్రాంత విద్యార్థుల కోసం, నిరుద్యోగ యువతీ, యువకుల కోసం వారికి ఉపయోగ కరంగా ఉంటుంది అని వారి కోసం వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై సానుకూలం గా స్పందించిన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారికి లెటర్ పూర్వకం గా మా మండల ప్రజల కోరిక మేరకు స్పందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు . ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇచ్చిన లెటర్ ను ప్రాజెక్ట్ అధికారికి అందజేసి మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమం లో మండల నాయకులు ఎస్.కె కాసీం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కారం విద్యార్థినికి అరుదైన గౌరవం

**రాష్ట్రపతి చేతుల మీదుగా**

**గోల్డ్ మెడల్‌కు ఎంపిక**

దమ్మపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

మల్కారం గ్రామంలో లక్కిదాను వల్లయ్య పద్మావతి దంపతుల కుమార్తె సాయి వినీల ఎండి జనరల్ మెడిసిన్ పూర్తిచేసుకుని రాష్ట్రపతి చేతులు మీదుగా గోల్డ్ మెడల్ తీసుకోవడానికి సెలెక్ట్ అయినారు. కావున దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మున్నూరు కాపు సంఘ పెద్దలు, కాపురస్తులు శాలువాతో కుటుంబ సభ్యులను హర్షం వ్యక్తం



చేస్తూ వినిలాని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి వైద్య రంగంలో ఉన్నత విద్యను పూర్తి చేసి గోల్డ్ మెడల్‌కు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. సాయి వినీల మరింత ఉన్న స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, మున్నూరు కాపు సంఘ నాయకులు చిన్నశెట్టి సత్యనారాయణ, సత్యనారాయణ, వనమాల సూరిబాబు, చిన్నశెట్టి గోపి, మధు, మల్లారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాముల ప్రసాద్, టౌన్ అధ్యక్షులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో స్వచ్ఛతా హీ సేవా శ్రమధానం

అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా 2026' కార్యక్రమాన్ని పురస్కరించు కుని గురువారం మున్సిపల్ కమిషనర్ దిలీప్ అధ్యక్షతన "ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్" శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రమదానం చేపట్టారు. శ్రమదానంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తొలగించడంతో పాటు మురుగు కాలువలను శుభ్రపరిచారు. అలాగే ప్రజలకు స్వచ్ఛత మరియు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచడంలో మున్సిపాలిటీకి సహకరించాలని, పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది, శానిటరీ జవాన్, మున్సిపల్ కౌన్సిలర్ వెంకన్నబాబు, శ్రీను పాల్గొన్నారు

## లక్ష్మీనగరంలో కోతులు దాడి

**ఇద్దరు వ్యక్తులకు గాయాలు**

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 1)

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీ నగరం గ్రామంలో ఇద్దరు వ్యక్తులపై గురువారం కోతులు దాడి చేశాయి లక్ష్మీ నగరం గ్రామంలోని మసీదు వద్ద ప్రార్థనలకు వచ్చిన ఎండి మహమ్మద్ బేగ్ అబీబ్ ఖాన్ పై కోతులు దాడి చేశాయి దీంతో వీరిద్దరికి గాయాలయ్యాయి బాధితులు దుమ్ముగూడెం పి హెచ్ సి కి వెళ్లి చికిత్సలు తీసుకున్నారు లక్ష్మీనగరం గ్రామంలో ఇటీవల కోతుల బెడద ఎక్కువైందని వ్యాపారస్తులు చిరు వ్యాపారస్తులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కోతుల నియంత్రణకు గ్రామపంచాయతీ తగిన చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు

## ఏహెచ్ఎస్ పార్కాలగండి పాఠశాలలో డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యార్థుల విద్యా ప్రగతి, వసతి సౌకర్యాలపై సమీక్ష**

దమ్మపేట రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త :

భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గురువారం ఏహెచ్ఎస్ పార్కాలగండి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించి, బోధనా విధానాలు, వసతి సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.పదో తరగతి విద్యార్థులను ఎస్ఏ1 పరీక్షలకు సంబంధించి భౌతిక శాస్త్రం సబ్జెక్టులో ప్రశ్నలు అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షి ంచారు. 8, 9వ తరగతుల ఉపాధ్యాయులతో పాటు వారధి బోధించే ఉపాధ్యాయులను విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్దీపకం3 కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు.అనంతరం వసతి గృహంలోని డార్మెటరీ, వంటగది, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి, విద్యార్థుల ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. మినరల్ వాటర్ ట్యాంకును పరిశీలించి, విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. కంప్యూటర్ ల్యాబ్ లో విద్యార్థులకు ప్రత్యేక టైం టేబుల్ రూపొందించి ప్రతి విద్యార్థికి కంప్యూటర్ ప్రాక్టీస్ చేసే అవకాశం కల్పించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం వాటర్ బెల్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, దమ్మపేట ఏటిడిఓ పాల్గొన్నారు.



# ప్రమాదం జరిగే వరకు పట్టదా?

**జాతీయ రహదారిపై చెట్ల**

**కొమ్మలు, పిచ్చి, మొక్కలు..**

**కనిపించని దారి...**

**ప్రయాణికులకు ప్రాణసంకటం!**

దమ్మపేట రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త :

మందలపల్లి నుంచి అశ్వారావుపేట జాతీయ రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్లు కొమ్మలు, పిచ్చి మొక్కలు వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది. రహదారి పక్కన ఉండాల్సిన పిచ్చి మొక్కలు రోడ్డుపైకి చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ద్విచక్ర వాహనదారులు భారీ వాహనాలు వచ్చినప్పుడు దారి కనిపించక అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ



సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఈ మార్గంలో చెత్త తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. రోడ్డుపైకి వచ్చిన చెట్లు కొమ్మలు, మొక్కలను తప్పించుకునే క్రమంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడి అంగవైకల్యం పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, రాత్రి వేళ ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం జరిగాక హడావుడి చేయడం కాదు ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాల్సి న బాధ్యత అధికారులపై లేదా ? అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన జాతీయ రహదారి పై చెట్లు కొమ్మలు ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా ఉంది. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ప్రజలలో అసహనం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మందలపల్లి నుంచి అశ్వారావు పేట జాతీయ రహదారికి ఇరువైపుల రహదారిని మూసివేసిన మొక్కలను తక్షణమే తొలగించి భవిష్యత్తులో పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## టిటిఎఫ్ దమ్మపేట మండల కమిటీ ఎన్నిక

దమ్మపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:





దమ్మపేట మండలంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టిటిఎఫ్) మండల కమిటీ ఎన్నిక గురువారం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు వి రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో టిటిఎఫ్ దమ్మపేట మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కునుసోతు వెంకటనారాయణ, మండల అధ్యక్షులు ఆంగోతు చెన్నారావు, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ రాంబాబులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు స్థానిక ఉపాధ్యాయులు పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన ఉపాధ్యాయుల హక్కుల సాధనకు, సంఘ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తామని నూతన కార్యవర్గ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు.

## పేటలో రూ.1.5 కోట్లతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:



అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో పట్టణాభివృద్ధి పథకంలో భాగంగా నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం మున్సిపల్ కమిషనర్ తూడిదిలీప్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా 18వ వార్డు పరిధిలోని గెస్ట్ హౌస్ ఏరియాలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా రూ. 1.5 కోట్ల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపాలిటీలోని ప్రధాన వార్డులలో చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, వర్షాకాలంలో ప్రజలు బురద, నీటి నిల్వల వల్ల ఇబ్బందులు పడకుండా నాణ్యమైన రోడ్లను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. చేపట్టిన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను కమీషనర్ ఆదేశించారు. కౌన్సిలర్లు, మున్సిపల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

పట్టణంలోని చిన్నంశెట్టిబజారులో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలరు సింధూజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 22 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బెల్టులు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు బాబూరావు, కావ్య తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

### కారేపల్లిలో సేవాలాల్ విజ్ఞాన కేంద్రం, 50 పడకల ఆసుపత్రి నిర్మించాలి

**కారేపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గురువారం జరిగిన తెలంగాణ గిరిజన సంఘం మండల మహాసభకు అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షత వహించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి జరగాలంటే తండాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజన తండాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించాలని, గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే కారేపల్లి మండల కేంద్రంలో ఎకరం భూమిని కేటాయించి సేవాలాల్ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మహాసభ తీర్మానించింది. విద్య, వైద్య రంగాలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నందున గిరిజనులు, సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ నాయక్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జామారావు, సిఐటియు మండల కన్వీనర్, కే నరేంద్ర సంఘ నాయకులు బానోతు బన్సీలాల్, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ నాయక్, వాంకుడోత్ రాందాస్ నాయక్, భూక్య రమేష్, తోపియా నాయక్, మాలోతు బాలునాయక్, వానతో శ్రీనివాస్ నాయక్, ధరావత్ వినోద్ నాయక్, మాలోతు బాలు బానోత్ శ్రీను భూక్య రాంబాబు వాంకుడు రాందాస్ నాయక్ ధరావత్ రవికుమార్ బానోత్ వెంకటేశ్వర్లు అజ్మీర రామదాసు ధరావత్ వినోద్ కుమార్ మాలోత్ శ్రీను భూక్య రమేష్ అజ్మీర శ్రీను వాంకడోత్ బాబురావు రవి నాయక్ వాంకడోత్ ధడ సింగ్ నునావత్ వెంకన్న కిషన్ భూక్య రాజేష్ బానోత్ రాజేష్ బానోత్ బాల తదితరులు పాల్గొన్నారు

## నాపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదు , బీఆర్ఎస్ నేత రాందాస్ నాయక్

**కారేపల్లి, అక్టోబర్ 1: ప్రభాతవార్త**



నాపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని పంచాయతీ అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని బజ్జతండా మాజీ సర్పంచ్ భర్త, బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం స్థానిక గ్రామ పెద్దలతో కలిసి రాందాస్ నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ప్రజలకు దూరం కాకుండా వారి మధ్యనే ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత సర్పంచ్‌పై తనకు ఎలాంటి కక్ష సాధింపు లేదని, కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. విభేదాలను రాజకీయ రంగు పులిమి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు. తాను ఎవరినీ కించపరిచే విధంగా వ్యవహరించలేదని, తనపై చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చిన్నచిన్న తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవకాశం కల్పించారని రాందాస్ నాయక్ తెలిపారు. ఆ అభిమానంతో యువకులు గ్రామాలలో జరిగే కొన్ని కొన్ని ఉత్సవాలలో కేసీఆర్ పాటలు పెట్టి డ్యాన్సులు చేస్తున్నారన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ కక్షలు, వ్యక్తిగత ఆరోపణలకు స్వస్తి పలకాలని కోరారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గ్రామస్తులు భాస్కర్, అజ్మీరా కుమార్, మంగ్యా, రవి, దేవా, హరి, సాగర్, నవీన్, లక్ష్మణ్, వీరన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**కొణిజర్ల, అక్టోబర్ 01 ప్రభాత వార్త:**



విద్యుత్ వినియోగదారుల అవసరాల నిమిత్తం , కరెంట్ సరఫరాలో సాంకేతిక పరమైన ఇబ్బందులు తేలెత్తకుండా చూసుకొని నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేలే చూసుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్ అధికారులను ఆదేశించినారు. గురువారం మండల పరిధిలో పెద్దగోపతిలోని 220/132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస్, వైరా డీఈ రమేష్, ట్రాన్స్‌కో ఏడీఈ, ఏఈ, పెద్దగోపతి ఏఈ భరత్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ముచ్చర్ల లో వి బి జి రామ్ జీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం ముచ్చర్ల లో వి.బి.జి. రామ్ జి పథకం కింద చేపట్టిన పనులను ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గురువారం పరిశీలించారు. రామస్వామి గుట్ట చుట్టూ చేపట్టిన కందకాల తీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీల భాగస్వామ్యం, పనుల పురోగతి, లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను పర్యవేక్షించారు. పలు సూచనలు చేశారు. అనంతరం నర్సరీని కూడా పరిశీలించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పి. అనురాధ, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, ఉపాధి కూలీలు, ముఠామేస్త్రిలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు పంచాయతీ ప్రణాళికల కోసం గ్రామసభలు

**కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

వి బి జి రామ్ జీ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల తయారీకి కామేపల్లి మండలం లోని 24 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ధరావత్ సోంలాల్ గురువారం తెలిపారు. సర్పంచ్ ల అధ్యక్షతన జరిగే సభల్లో గుర్తించిన అన్ని పనులకు ఆమోదం తెలపనున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభలను విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సభలలో పాల్గొనాలని కోరారు.




## తమ్మి శెట్టికి ఘన సన్మానం



**కారేపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేత" రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు"అందుకున్న తమ్మిశెట్టి శ్రీనివాస్ కు పభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి ఆధ్వర్యములో అధ్యాపకులు, అధ్యకేతర సిబ్బంది విద్యార్థులు సంయుక్తంగా గురువారం అభినందన సభ నిర్వహించారు. శాలువ కప్పి మెమెంటోను అందజేశారు . వక్తలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న శ్రీనివాస్ చేసిన కృషి ఫలితంగా రాష్ట్ర అవార్డు రావడం అభినందనీయమన్నారు. నేడు చరిత్ర అధ్యాపకుడిగా విద్యార్థులకు అందిస్తున్న సేవలు మరువ లేనివి అన్నారు. చరిత్ర బోధన కష్టతరమైన విద్యార్థులకు సులభరీతిలో బోధిస్తూ చేస్తున్న కృషి కి గుర్తింపుగా రాష్ట్ర అవార్డు రావడం ఎంతోమందికి స్ఫూర్తిని కలిగిస్తుంది అన్నారు. .ఈ కార్యక్రమంలో టి జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రీ, అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లెల రవీందర్, శాంతి నగర్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు గారు, చర్ల ప్రిన్సిపల్ నరేందర్, టి ఐ జి ఎల్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిపి గణేష్ టేకులపల్లి ప్రిన్సిపల్ పవన్ జిల్లా హౌసింగ్ బోర్డు అధ్యక్షులు శేష ప్రసాద్ గసుధారాణి వేణు దుర్గా ప్రసాద్ పార్థసారథి, యాకయ్య, వనిత బాబురావు, రాంబాబు, లక్ష్మీనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**కారేపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం 18 ద్వారా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి తిరుమల రావు కోరారు. మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో గురువారం మాట్లాడుతూఅర్హులైన పట్టభద్రులు ఎన్నికల సంఘం ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా ఫారం 18ను సమర్పించి తమ పేరును సంబంధిత గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో వ్యక్తిగత వివరాలు, చిరునామా, విద్యార్హత వివరాలతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను స్పష్టంగా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. దరఖాస్తును సబ్మిట్ చేసే ముందు నమోదు చేసిన వివరాలను మరోసారి పరిశీలించాలని, దరఖాస్తు అనంతరం వచ్చే ఎకనాలెడ్జ్మెంట్ నెంబర్ ్ను భద్రపరుచుకుని దరఖాస్తు స్థితిని పరిశీలించుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా అర్హులైన పట్టభద్రులు తమ ప్రజాస్వామ్య ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం పొందుతారు అన్నారు అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు నిర్లక్ష్యం చేయకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలి పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు గుడిపూడి తిరుమల రావు కోరార

## గురుకుల పాఠశాలలో జోనల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ

**కారేపల్లి, అక్టోబర్ 01 ప్రభాతవార్త**

శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాల భవన్ లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను భద్రాద్రి జోన్ జోనల్ అధికారి పి. అపర్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన ఆమె విద్య, వసతి, భోజనం, ఆరోగ్యం, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నట్లు విద్యార్థినులు తెలిపారు. అనంతరం ఎస్ఏ 1 పరీక్షల నిర్వహణను పరిశీలించిన జోనల్ ఆఫీసర్ పరీక్షలు సక్రమంగా జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్, కిచెన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. క్యాంపస్ పరిసరాల్లో పెరిగిన గడ్డిని తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థినులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కల్పించాలని జోనల్ ఆఫీసర్ స్పష్టం చేశారు.

# గిరిజన పల్లెలు అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం

## 5 కోట్ల 50 లక్షలు విలువైన 28 సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త





మారుమూల గిరిజన గ్రామాల్లోని పల్లె లు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి పంచాయతీలోని గిరిజన గ్రామాలైన కొమ్ముగూడెం, బాసారం, తోగ్గూడెం, రంగాపురం, సత్యం పేటలో ఐదు కోట్ల 50 లక్షల రూపాయల తో నిర్మించిన 28 సీసీ రోడ్లను, 1200 స్మార్ట్ కార్డులను సీసీ కెమెరాలు ను, గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కానీ, పేదవాడికి ఇల్లు గాని ఇచ్చిన పాపాన పోలేదని, కార్డు లేకపోవడం వల్ల ఈ 10 ఏళ్లలో ప్రభుత్వ పథకాలు సైతం పేదవాళ్లు కోల్పోయారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నేడు పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదవాడికి ఐదు లక్షల రూపాయలు తో ఇంటి నిర్మాణం చేయడం, అలాగే అర్హులైన ప్రతి పేదవానికి స్మార్ట్ రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే మహిళకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును కూడా ఇవ్వటం జరుగుతుందని అన్నారు. పల్లెల్లో పేద ప్రజల కష్టాలుతెలిసినపంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గ్రామాల్లో సిసి రోడ్లు, వివో భవనాలు, మహిళకు కమ్యూనిటీ హాళ్ల, నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. పై గిరిజన గ్రామాల్లో మట్టి రోడ్డు లేకుండా అన్ని ప్రాంతాల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తానని, అలాగే సైడ్ కాలువలు కూడాను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల సమయంలో పై గ్రామాల్లోని ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నానని ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గ్రామ సర్పంచి, ఉప సర్పంచ్, పాయంనాగేందర్ బాబు, భూపతి రెడ్డి, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పిన్నమనేని దామోదరావు, కాంగ్రెస్ నాయకులు భరత్ కుమార్, వసంతరావు, సోయం సత్యం, తాటి నాగేష్ ,సారా రవి, అధికారులు అనధికారులు హాజరైన వారిలో ఉన్నారు.




## జె.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం మాక్ టెస్ట్

సత్తుపల్లి అక్టోబర్1 ప్రభాతవార్త



సత్తుపల్లి జె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో డిసెంబర్ లో జరగనున్న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల అవగాహన కొరకు శనివారం నాడు ప్రత్యేక మాక్ టెస్ట్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. గోపి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు ఈ మాక్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కావున సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆసక్తిగల కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధం అవుతున్న యువతందరూ ఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మాక్ టెస్ట్ జె వి ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 8919771292 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## సత్తుపల్లి సింగరేణి ఏరియాలో విస్తృతంగా పర్యటించిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు

### వారంలో విజయవాడ డైవర్షన్ రోడ్డు ఏర్పాటు

సత్తుపల్లి అక్టోబర్ 1 ప్రభాత వార్త



సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జేవిఆర్ఓసి 2, జే వి ఆర్ ఓ సి బ్లాక్ 3 నీ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. జే వి ఆర్ ఓ సి 2 లో బొగ్గు ఉత్పత్తి పెంపుదల నాణ్యత ప్రమాణాలు పరిశీలన, భవిష్యత్తు నూతన ప్రాజెక్టు పురోగతిని వేగవంతం చేసే లక్ష ్యంతో, అలాగే జెవిఆర్ ఈపీసీ సిహెచ్పీ ద్వారా బొగ్గు రవాణా, ఎన్టీఆర్ నగర్ సమీపంలోని విజయవాడ రోడ్డు డైవర్షన్ ఒక వారం రోజుల్లో ప్రారంభించడం, అలాగే జెవిఆర్ఓసి త్రీ ప్రాజెక్టు సరిహద్దులు విస్తరణ అవకాశాలు ప్రధాన ప్రాధాన్యత అంశాలు పై ఉన్నతాధికారులతో డైరెక్టర్ వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. జేవిఆర్ఓసి 2 తనిఖీ అనంతరం నూతనంగా ఏర్పాటు చేయబోయే ఓసి త్రీ ప్రాజెక్టు స్థలాన్ని, గనుల విస్తరణ ప్రాంతాలను స్వయంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సత్తుపల్లి ఏరియాలో బొగ్గు గనుల విస్తరణకు ఉన్న భౌగోళిక సాంకేతిక రవాణా అనుకూలతలను ఈ సందర్భంగా డైరెక్ట్ వెంకటేశ్వర్లు అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి, ఎస్ ఓ టు జి ఎం, బొల్లం శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, సిహెచ్పి డి జి ఎం సాయినాథ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా మాంసం, చికెన్ విక్రయాలు నిలిపివేత

### నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు, జరిమానా మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణ రెడ్డి

కల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త



అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా కల్లూరు పురపాలక సంఘం పరిధిలో మాంసం, చికెన్ విక్రయాలను సంపూర్ణంగా నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణ రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అహింసా సిద్ధాంతానికి గౌరవం కల్పించే ఉద్దేశంతో పట్టణ పరిధిలోని అన్ని మాంసం, చికెన్ విక్రయ దుకాణాలను అక్టోబర్ 2న మూసివేయాలని కమిషనర్ సూచించారు. జంతువుల వధ, జీవహింసకు పాల్పడటం నిబంధనలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు కల్లూరు పురపాలక సంఘం పరిధిలోని మాంసం, చికెన్ వ్యాపారులు మున్సిపల్ ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అక్టోబర్ 2న ఎలాంటి మాంసం లేదా చికెన్ విక్రయాలు నిర్వహించరాదని, దుకాణాలను పూర్తిగా మూసివేయాలని సూచించారు. మున్సిపల్ ఉత్తర్వులను ధిక్కరించి ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తూ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించినట్లయితే, సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు, జరిమానా విధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గాంధీ జయంతి సందర్భంగా అహింస, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని కమిషనర్ కోరారు. మున్సిపాలిటీ జారీ చేసిన ఆదేశాలకు పట్టణంలోని మాంసం, చికెన్ వ్యాపారులు, ప్రజలు సహకరించి గాంధీ జయంతిని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అయ్య గారి పేటలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు

సత్తుపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త




సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి ( పీఏసీఎస్) సంఘం పరిధిలోని అయ్యగారి పేట వద్ద జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆదేశాలు మేరకు గురువారం సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య ప్రారంభించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారుల బారిన పడకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి కేంద్రాన్నివినియోగించుకోవాలని సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య రైతులను కోరుతున్నారు. గ్రేడ్ వన్ ఏ క్వింటా రకానికి రూ 2,461 రూపాయలు, కాగా సాధారణ రకానికి క్వింటాకు రూ 2,441 రూపాయి లుగా, ప్రభుత్వం ధర నిర్ణయించిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరుతున్నారు. అలాగే ప్రభుత్వం ఏడు సన్న రకా లైన బిపిటి 5204, ఆర్ ఎన్ ఆర్ 15 0 48, కేఎన్ఎం 16 38, డబ్ల్యూ జి ఎం 44, కే ఎన్ ఎం 77 15, రకాల వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా అదనంగా రైతులకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వీరస్వామి, రైతులు పాల్గొన్నారు.

## చిన్నారి రుద్రన్ కార్తికేయన్ తొలి పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త



కల్లూరు మండలం యజ్ఞనారాయణపురం గ్రామంలో పాములపాటి వెంకటేశ్వరరావు – లావణ్య మనవడు చిన్నారి రుద్రన్ కార్తికేయన్ తొలి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ పాల్గొని చిన్నారి రుద్రన్ కార్తికేయన్‌ను ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సంతోషంగా, ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నీరజా ప్రభాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కుటుంబ సభ్యులు, అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం

పెనుబల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

పోషణ మాసం సందర్భంగా మండల పరిధిలోని రామచంద్రపురం అంగన్వాడి కేంద్రం నందు గ్రామ సర్పంచ్ షేక్ రిజ్వాన అధ్యక్షతన గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ తల్లులు గర్భిణీ దశ నుంచి బిడ్డ పుట్టే వరకు మరియు బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు వేయి రోజులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, తల్లులు ఇంట్లో చేయవలసిన పోషకాహార పద్ధతులు గురించి, కిశోర బాలికలు తీసుకోవలసిన ఆహారం, ఆ వయసులో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఏసిడిపిఓ మెహరున్నీసా మాట్లాడుతూ తల్లులు కచ్చితంగా అదనపు ఆహారం తీసుకోవాలని, తక్కువ ఖర్చుతో తయారయ్యే ఇంటి ఆహార పదార్థాలను పిల్లలకు తినిపించాలని బయట దొరికే జంక్ ఫుడ్స్ పిల్లలకు అనారోగ్యం కలిగిస్తాయని, కాబట్టి అంగన్వాడీ కేంద్రాల్లో క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకొని సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ, వార్డు మెంబర్స్ ఎస్ సమ్మక్క, టి వాణి, వివో టి లక్షి ్మ, ఆశ పుష్ప, అంగన్వాడీ టీచర్ ఎస్ కే మీరాబీ , కేంద్ర పరిధిలోని తల్లులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు..

**బీఆర్ఎస్, సీపీఐ, ఎంఎల్ పార్టీల నుంచి 50కుటుంబాలు చేరిక**

**కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**

ప్రభాత వార్త ఖమ్మం రూరల్

పాలేరు నియోజకవర్గంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరుతున్నారు. వివిధ పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంపీ. పాలెంకు చెందిన సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాల వారు, తిరుమలాయపాలెం మండలంలోని కేశ్వాపురం, పిండిప్రోలు గ్రామాల నుంచి బీఆర్ఎస్, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు.. మొత్తం 50 కుటుంబాల వారు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిండిప్రోలు గ్రామాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని, మంత్రి పొంగులేటి అక్కడ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్లు పూర్తిచేయిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి



చేకూరుస్తున్నామని తెలిపారు. పొంగులేటి నాయకత్వాన్ని నచ్చి, మెచ్చి, అభివృద్ధిని కాంక్షిస్తూ కాంగ్రెస్ గూటికి చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పార్టీలో చేరిన వారందరికీ నిరంతరం అండగా నిలుస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో..: పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ మంగీలాల్, మందపల్లి నాగమణి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, నాయకులు దొడ్డా గురవయ్య, షేక్ సలీం, రాయండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




# పౌష్టికాహారం తప్పనిసరి



నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

పోషకాహార మాసాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని కొరట్లగూడెం అంగన్వాడి టీచర్ బచ్చలకూరి నిర్మల వెల్లడించారు. గురువారం కొరట్లగూడెం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహార మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ బచ్చలకూరి నిర్మల మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా, గ్రామ పెద్దలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# మొగి పురుగు వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలి

కూసుమంచి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త ) :

వరి సాగు చేసే రైతులు మొగి పురుగు, కంకి నల్లి ఆశించడం పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని భగత్వీడు గ్రామంలో వరి పొలాలను ఏవో వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొగిపురుగు ఆశించడానికి అనుకూల పరిస్థితులని ఇటువంటి సమయంలో సరైన నివారణ మార్గాలు పాటించాలని సూచించారు. ఈ పురుగు ఆశించిన చిన్న మొక్కల్లో మధ్య కాడ ఎండిపోవడం , పిలకలు వచ్చిన దశలో తెల్ల కంకులు ఏర్పడటం, కాండంలో పురుగు రంధ్రాలు, వ్యర్థాలు



కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, పురుగు ఉద్భృతి తీవ్రంగా ఉంటే దిగుబడి తగ్గుతుందని సూచించారు. దీని నివారణకు పొలంలో కలుపు మొక్కలు, పంట అవశేషాలను తొలగించాలని, అధిక నత్రజని ఎరువుల వాడకాన్ని నివారించాలని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం 400 గ్రాములు లేదా కొరాజెన్ 18.5శాతం ఎస్ సి, 60 మి.లీ లేదా కార్బోసల్ఫాన్ 25శాతం ఈ సి, 400 మీ.లీ లేదా ఫిప్రోనిల్ 5శాతం ఎస్ సి, 400 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయవచ్చని సూచించారు. అదే విధంగా వరిలో కంకి నల్లి కూడా గమనించడం జరిగిందని, ఈ కంకి నల్లి ఆశించినపుడు ఆకులపై పసుపు లేదా గోధుమ రంగు మార్పులు కనిపిస్తాయని, ఆకులలో పత్ర హరితం తగ్గి, తెల్లటి మచ్చలు ఏర్పడతాయని, కంకి బయటకు రావడంలో ఆటంకం కలుగుతుందని గింజలు సరిగా నిండక దిగుబడి తగ్గుతుందని తెలిపారు.దీని నివారణకు స్పైరోమెసిఫిన్ 22.9 శాతం ఎస్ సి, లీటరు నీటికి 1.0 గ్రాము చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వేదవ్యాస్, రైతులు పాల్గొన్నారు.

# మేరమ్మ దేవాలయం కు మంత్రి పొంగులేటి రూ.3 లక్షలు విరాళం

నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :



మంగాపురంతండా లో నూతనంగా నిర్మించనున్న సేవలాల్, మేరమ్మ యాడి దేవాలయంకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.3 లక్షల విరాళం ను అందించారు. గురువారం తన క్యాంపు కార్యాలయం లో మంగాపురం తండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తిలకు మంత్రి శ్రీనివాసరెడ్డి చెక్కును అందజేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి 20 కుటుంబాలు చేరికలు

తిరుమలాయపాలెం ప్రభాత వార్త

రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణాలు , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి గురువారం మండలంలోని పిండిప్రోలు గ్రామం నుంచి బీఆర్ఎస్, సీపీఎం,సి పి ఐ ఎంఎల్ పార్టీలకు చెందిన 20 కుటుంబాల మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ లోకి చేరారు. వీరికి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిండిప్రోలు గ్రామాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని, మంత్రి పొంగులేటి అక్కడ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్లు పూర్తిచేయిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. పొంగులేటి నాయకత్వాన్ని నచ్చి, మెచ్చి, అభివృద్ధిని కాంక్షిస్తూ కాంగ్రెస్ గూటికి చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పార్టీలో చేరిన వారందరికీ నిరంతరం అండగా నిలుస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ మంగీలాల్, మందపల్లి నాగమణి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, నాయకులు దొడ్డా గురవయ్య, షేక్ సలీం, రాయండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బూట్లు, బెల్ట్ అందజేత..



కూసుమంచి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త ) :

గైగొల్లపల్లి శివారు ఉడతల గూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన బూట్లు, బెల్ట్, సాక్సులు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ అనూష సైదులు తెలిపారు. అనూష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి తమ సొంత ఖర్చులతో వారికి బూట్లు, బెల్టులు, సాక్సులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు రమాదేవి పుల్లయ్య, 9వ వార్డు సభ్యులు జిల్లా ఉమా హుస్సేన్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మక్కపల్లి పుల్లయ్య, తోడేటి వీరన్న, నవీన్, ఉపేందర్, వెంకన్న, లింగమల్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో వైభవంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు.

మధిర అక్టోబర్ 1 ప్రభాతవా ర్త

మధిర పట్టణంలో గురువారం గ్యార్మీ వేడుకలను స్థానిక ముస్లిం యువకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు జరిపారు.అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా గ్యార్మీ షరీఫ్ పవిత్ర జెండాతో ర్యాలీ నిర్వహించారు.యువకులు ప్రదర్శించిన ఈ ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల మీదుగా సాగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ పవిత్ర కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె దర్గా వద్ద





ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, సర్వజనుల శ్రేయస్సు ను కోరుకున్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి వేడుకలలో అందరూ భాగస్వాములు కావడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ తలుపుల వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు షేక్ రసూద్దీన్, బొల్లెద్దు విజయ కుమారి పాల్గొన్నారు.

# ఫార్మసీ ఆఫీసర్ కృష్ణారావుకు ఘన సన్మానం,

కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం లో ఫార్మసీ ఆఫీసర్ గా విధులు నిర్వహించి ఏరియా హాస్పిటల్ లో ఆయుష్ శాఖ కు బదిలీ పై వెళ్ళిన కొత్తపల్లి కృష్ణారావును డాక్టర్ శ్రీదేవి,వైద్య సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. పదోన్నతి పొందిన హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,బదిలీపై వెళ్లిన డీపీఎంఒ బి.కృ ష్ణ, ఏఎన్ఎంలు యం.అరుణ, టి.తులసి, స్టాఫ్ నర్స్ పుష్పలతలను కూడా సిబ్బంది సత్కరించారు. సూపర్వైజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ 104 ఎఫ్ డి హెచ్ ఎస్ నుండి కామేపల్లి పీహెచ్ సీ కి వచ్చిన కృష్ణారావు అంకిత భావంతో ఫార్మసీ విధులు నిర్వహించడమే కాకుండా ఆహార నియమాలు, యోగా, ప్రాణాయామ శిక్షకుడు గా సంతృప్తికర మైన విధులు నిర్వహించారని,2024 లో ఆనాటి జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి ప్రశంశలు అందుకోవడం జరిగిందని కొనియాడారు.

# రూ. 200 కోట్లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**ఏదులాపురం మున్సిపాలిటీలో టీజీఎన్ పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం**

**గృహజ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ వర్తించినట్లు వెల్లడి**





ప్రభాత వార్త ఖమ్మం రూరల్ :

పాలేరు నియోజకవర్గంలో, ప్రత్యేకంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి రూ.205 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తరుణీ హాట్ ప్రాంగణంలో టి జి ఎన్‌పిడిసిఎల్ డివిజన్ కార్యాలయం, విద్యు త్తు రెవెన్యూ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్‌దత్‌లతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.

**గృహ జ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ**

వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా కొరకు 33కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ ఫీడర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండేళ్లలో 632 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయించామని, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో నాలుగు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. పాలేరు నియోజకవర్గంలో గత రెండేళ్లలో గృహ జ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ వర్తించినట్లు తెలిపారు. మోడల్ సోలార్ గ్రామం పథకం లో భాగంగా.. నేలకొండపల్లిలోని చెరువు మాదారంలో 1,350 మంది గృహ వినియోగదారులకు రూ. 15.66 కోట్ల వ్యయంతో 2,709 కే డబ్ల్యూ సామర్థ్యంతో సౌర విద్యుత్ పలకల పనులు పురోగతిలో ఉన్నాయని, అలాగే రైతుల కోసం రూ. 31.08 కోట్లతో సౌర విద్యుత్ సౌకర్య పనులు చేపట్టినట్లు తెలిపారు. అత్యవసర విద్యుత్ పునరుద్ధరణ కోసం విద్యుత్ అంబులెన్స్(ఈఆర్టీ వాహనం)ను అందుబాటులోకి తెచ్చామని వివరించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, టీజీఎన్ పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస చారి, డీఈ నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, పలువురు కౌన్సిలర్లు బుర్ర మహేష్ బానోతు ప్రసాద్ బానోత్ దివ్య సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు బంగారు పతకాలతో మేఘన కాంతిప్రియ ప్రతిభ

**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో అరుదైన ఘనత**

సారపాక, ప్రభాతవార్త:



విద్యారంగంలో ప్రతిభ కనబరుస్తూ మొరంపల్లి బంజరకు చెందిన తాతిరెడ్డి మేఘన కాంతిప్రియ అరుదైన ఘనత సాధించారు. సారపాక వాసి అయిన ఆమె హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆంత్రోపాలజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన ఆమె 2026 స్నాతకోత్సవంలో ఒకేసారి నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు. పీజీ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచినందుకు యూనివర్సిటీ పీజీ టాపర్ మెడల్తో పాటు ప్రొఫెసర్ ఎల్.కె. మూర్తి మెడల్–ఫిజికల్ అండ్ ఆర్కియాలాజికల్ ఆంత్రోపాలజీ, అలుమ్ని మెడల్ ఫర్ సోషల్ ఆంత్రోపాలజీ, లేట్ నంపల్లి అశోక్ కుమార్ మెడల్–ఫీల్డ్‌వర్క్ డిసర్టేషన్స్ ఆమెకు లభించాయి. మాస్టర్స్ విద్యాభ్యాసంలో భాగంగా మేఘన కాంతిప్రియ 'ఎడ్యుకేషన్ అండ్ ఇంటర్‌జెనరేషనల్ చేంజెస్' అనే అంశంపై పరిశోధన చేశారు. విద్య, సమాజం, తరాల మధ్య చోటుచేసుకుంటున్న మార్పులను క్షేత్రస్థాయి అధ్యయనం ద్వారా పరిశీలిస్తూ ఆమె పరిశోధన కొనసాగించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ అనురాధ, స్నాతకోత్సవ ముఖ్య అతిథి, డీఆర్‌డీఓ మాజీ డైరెక్టర్ డాక్టర్ సమీర్ వి. కామత్ తదితరుల సమక్షంలో మేఘన కాంతిప్రియ ఈ పతకాలను అందుకున్నారు.

మొరంపల్లి బంజరకు చెందిన తాతిరెడ్డి ధనలక్ష్మి–గోవిందరెడ్డి దంపతుల కుమార్తె అయిన మేఘన కాంతిప్రియ కుటుంబం ప్రస్తుతం సారపాకలో నివాసం ఉంటోంది. ఒకేసారి నాలుగు బంగారు పతకాలు సాధించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు ఆమెను అభినందించారు. ఇదిలా ఉండగా, మేఘన కాంతిప్రియ ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోనే పీహెచ్‌డీ అభ్యసిస్తున్నారు. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌తో ఉన్న పిల్లలు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సామాజిక, విద్యా, కుటుంబపరమైన సవాళ్లపై ఆమె పరిశోధన చేస్తున్నారు. తల్లిదండ్రులు, గురువుల నుంచి నేర్చుకున్న విలువలు, నైతికతతో పాటు తాను అభ్యసించిన విద్యను సమాజ శ్రేయస్సుకు వినియోగించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## మణుగూరు ఏరియాలో 143 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా గడిచిన నెలలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 143 శాతం సాధించిందని ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన గురువారం ఏరియా జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన నెలలో 6,28,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 8,98,299 టన్నులు సాధించినట్లు వివరించారు. అలాగే ఏప్రిల్ 1, 2026 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 44,68,000 టన్నుల లక్ష్యానికి గాను 61,75,526 టన్నులు 138 శాతం సాధించినట్లు వెల్లడించారు. రవాణా విషయానికి వస్తే, సెప్టెంబర్ నెలలో 8,98,299 టన్నులు, ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు ప్రోగ్రెస్సివ్‌గా 62,37,474 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు పేర్కొన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపులో డిపార్ట్‌మెంటల్‌గా సెప్టెంబర్ నెలలో 10 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 9,35,000 క్యూబిక్ మీటర్లు 94 శాతం సాధించినట్లు తెలిపారు. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 64 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 53,31,000 క్యూబిక్ మీటర్లు 83 శాతం తొలగించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియాఅధికారులు డి. వెంకట రామా రావు, సిహెచ్. రాంబాబు, వి. మధన్ నాయక్, బి. శ్రీనివాస చారి, ఈ. శ్రీనివాస్, జి. శివ ప్రసాద్, టి. శ్రీకాంత్, డాక్టర్ జ్యోతిర్మయి పాల్గొన్నారు.

# విలువైన ఖనిజం లూటీ

**అక్రమ మైనింగ్ పై చర్యలేవి....?**

**సిపిఐ నేత బాగం హేమంతరావు**

**అక్రమ మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఐ బృందం**



ఖమ్మం అర్బన్, అక్టోబర్ 1(ప్రభాతవార్త )

జిల్లాలో విలువైన బెరైటీస్ ఖనిజాన్ని కొందరు అక్రమార్కులు అక్రమంగా తరలిస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ఎటువంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుపుతుంటే మైనింగ్ అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల అర్బన్ పార్కు ప్రాంతంలో అక్రమ మైనింగ్ చేస్తున్న ప్రాంతాలను గురువారం సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఖనిజ తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, ఖనిజ తరలింపుకు ప్రభుత్వానికి పన్ను చెల్లించాలని ఇవేవి లేకుండానే ఖనిజాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని హేమంతరావు తెలిపారు. గతంలో కూడా సిపిఐ అక్రమ మైనింగ్కు వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పట్టపగలు బెరైటీస్ ఖనిజాన్ని వెలికితీసి లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుంటే అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని దీనితో అక్రమ మైనింగ్ మరింతగా పెరుగుతుందన్నారు. అక్రమ మైనింగ్కు రాజకీయ అండదండలు ఉన్నాయన్న ప్రచారం సాగుతుందన్నారు. అక్రమ మైనింగ్ ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్ను నిలుపుదల చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, కూచిపూడి రవి, మేకల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు తాటి నిర్మల, వరదా నర్సింహారావు, చింతల రమేష్, మునిగే కోటేశ్వరరావు, మడుపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గిరిజనులకు ఉచిత పోలీస్ కోచింగ్

**100 మందికి శిక్షణ.. భోజనం, వసతి, స్టడీ మెటీరియల్ ఉచితం**

భద్రాచలం అక్టోబర్ 1(ప్రభాతవార్త):

పోలీస్ కానిస్టేబుల్, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న గిరిజన అభ్యర్థులకు ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన 100 మంది గిరిజన అభ్యర్థులకు ఈ అవకాశం కల్పించనున్నారు. ఉచిత కోచింగ్‌తో పాటు భోజనం, వసతి, స్టడీ మెటీరియల్, పరీక్ష విధానంపై అవగాహన, ఫిజికల్ ప్రాక్టీస్ టెస్టులు నిర్వహిస్తారు. పోలీస్ నియామకానికి 2026లో దరఖాస్తు చేసుకున్న గిరిజన అభ్యర్థులు అర్హులు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకూడదు. స్క్రీనింగ్ టెస్ట్‌తో పాటు ఇంటర్, డిగ్రీ మార్కుల



ఆధారంగా మెరిట్ ప్రకారం ఎంపిక చేస్తారు. అక్టోబర్ 1 నుంచి 7వ తేదీ వరకు ఐటీడీఏలోని డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్టోబర్ 10న స్క్రీనింగ్ టెస్ట్, 12న ఫలితాలు, ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తారు. అక్టోబర్ 15 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని పీవో తెలిపారు. వివరాలకు 8978477345 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఆదర్శ ఉపాధ్యాయుడు తాటి

**టేకులపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

గిరిజన మొదటి తరం ఉపాధ్యాయులలో తాటి భిక్షమయ్య ఒకరిని వారు అనేకమంది గిరిజన గిరిజనేతర విద్యార్థిని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది ప్రయోజకుల్ని చేయడంలో సఫలీకృతులయ్యారని, అటువంటివారు అకాల మరణం చెందడం ఉపాధ్యాయ లోకానికి సమాజానికి, టిపిటిఎఫ్ సంఘ ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ ఆళ్ళపల్లి టేకులపల్లి మండల శాఖల ఆధ్వర్యంలో టేకులపల్లిలోని మూడ్ తండా లోని వారి స్వగృహంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయ దర్శిని పత్రిక సంపాదకులు పి. నాగిరెడ్డి అన్నారు. మొదటిగా తాటి భిక్షమయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, రెండు నిమిషాలు అందరూ మోనం పాటించిన తదుపరి వారు మాట్లాడుతూ! భిక్షమయ్య 40 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖలోని అనేక పాఠశాలల్లో వేలమంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, గిరిజన సంక్షేమ విద్యాశాఖకు ఉత్తమ సర్వీసులు అందించారని, ఆ రోజుల్లో కనీసం గ్రామాలకు రవాణా సౌకర్యాలు లేక నడవడానికి సరైన దారులు లేని కాలంలో పాఠశాల విధులకు క్రమం తప్పకుండా హాజరై విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో, వారి వద్ద విద్యనభ్యసించిన అనేకమంది గిరిజన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడినారని, అటువంటి ఒక ఆదర్శ, నిస్వార్థ, గొప్ప ఉపాధ్యాయుడు అనారోగ్యంతో మృతి చెందడం విద్యాలోకానికి, సమాజానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. టిపిటిఎఫ్ సంఘంలో వివిధ హోదాలలో పనిచేసి, వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని, ప్రభుత్వ విద్యా రంగలోపేతానికి, ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు కృషి చేశారన్నారు. టిపిటిఎఫ్ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వపరంగా వారి కుటుంబ



సభ్యులకు రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ ఇప్పించడానికి టిపిటిఎఫ్ కృషి చేస్తుందని అన్నారు. చివరిగా వారు ఆళ్లపల్లి మండలంలోని జిపిఎస్ రామచంద్రయ్య గుంపు పాఠశాలలో పనిచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎస్. పూర్ణచంద్రరావు, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ పి. శ్రీనివాసరావు, ఆళ్లపల్లి ఎంఈఓ కొమరం శాంతారావు, ఏజిహెచ్ఎస్ అనంతోగు ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ, పూర్వ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, జిల్లా కార్యదర్శి జి. భాగ్య రావు, పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. ఆంతోని, టేకులపల్లి, ఇల్లందు, గుండాల, అల్లపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. రామరాజు, పి. సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# రాంగ్ రూట్‌లో డ్రైవింగ్.. ప్రాణాలకు రిస్క్!

**దూరం కొంచెం ఎక్కువైనా సరే..**
**సరైన మార్గంలోనే**
**ప్రయాణించండి**
**రోడ్డు భద్రతపై వాహనదారులకు**
**ఏసీపీ సారంగపాణి సూచనలు**

**వైరా అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, కొంత దూరం లేదా కొన్ని నిమిషాలు ఆదా చేసుకోవాలనే ఉద్దేశంతో వాహనదారులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని వైరా ఏసీపీ సారంగపాణి సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, సక్రమమైన మార్గంలోనే ప్రయాణించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరి భద్రత కూడా తన బాధ్యతేననే భావన వాహనదారుల్లో ఉండాలని అన్నారు. "దూరం కొంచెం ఎక్కువైనా ఫర్వాలేదు.. రాంగ్ రూట్ మాత్రం వద్దు" అనే నియమాన్ని ప్రతి వాహనదారుడు పాటించాలని సూచించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు వాహనం ఊహించని దిశలో కనిపిస్తుందని, దీంతో బ్రేక్ వేసే అవకాశం లేదా తప్పించుకునే సమయం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రద్దీగా ఉండే రహదారులు, జంక్షన్లు, మలుపులు, బ్రిడ్జిలు, హైవేలు, సర్వీస్ రోడ్ల వద్ద రాంగ్ రూట్ ప్రయాణం మరింత ప్రమాదకరమని హెచ్చరించారు. కొన్ని నిమిషాల ఆదా.. జీవితాంతం నష్టం కావొద్దు గమ్యస్థానానికి త్వరగా చేరుకోవాలనే ఆలోచనతో వాహనదారులు రాంగ్ రూట్‌లో వెళ్లడం, డివైడర్లను దాటడం, నో ఎంట్రీ మార్గాల్లో ప్రవేశించడం వంటి చర్యలకు పాల్పడవద్దని ఏసీపీ సూచించారు. "కొన్ని నిమిషాలు ఆదా చేసుకోవాలనే ప్రయత్నం.. జీవితాంతం కుటుంబానికి దూరం చేసే ప్రమాదంగా మారవచ్చు. ప్రయాణంలో వేగం కంటే ప్రాణ భద్రతే ముఖ్యం." అని ఆయన పేర్కొన్నారు. ఎదురుగా వచ్చే వాహనాలపై ప్రత్యేక జాగ్ర త్తరాంగ్ రూట్‌లో వాహనం నడిపేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని



తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, భారీ వాహనాలు ఎదురెదురుగా ఢీకొంటే తీవ్ర గాయాలు లేదా ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. రోడ్డుపై ఇతర వాహనదారులు కూడా తప్పులు చేయవచ్చనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, "నేను జాగ్రత్తగా ఉన్నాను కాబట్టి ప్రమాదం జరగదు" అనే నిర్లక్ష్య భావనకు తావివ్వకూడదని సూచించారు. ప్రయాణికులూ బాధ్యత వహించాలి కారు, ఆటో, క్యాబ్ లేదా ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో డ్రైవర్ రాంగ్ రూట్‌లో వెళ్లేందుకు ప్రయత్నిస్తే ప్రయాణికులు కూడా దానిని అడ్డుకోవాలని ఏసీపీ కోరారు. "డ్రైవర్ తప్పు చేస్తున్నప్పుడు మోనంగా ఉండటం కూడా ప్రమాదాన్ని పెంచుతుంది. రాంగ్ రూట్‌లో వెళ్లవద్దని డ్రైవర్‌కు స్పష్టంగా చెప్పండి." అని సూచించారు. అదేవిధంగా, డ్రైవర్ అతివేగంగా నడిపినా, ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేసినా, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేసినా ప్రయాణికులు హెచ్చరించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్‌ను సరిగ్గా బిగించుకోవాలని సూచించారు. ఒక చిన్న తప్పిదం కూడా ద్విచక్ర వాహనదారుల విషయంలో తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడటం, మెసేజ్‌లు చూడటం, హెడ్‌ఫోన్లు ఉపయోగించడం, వెనుక కూర్చున్న వ్యక్తితో మాట్లాడుతూ రహదారిపై ఏకాగ్రత కోల్పోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. కారు ప్రయాణంలో సీట్‌బెల్ట్ తప్పనిసరి కారు, జీప్, క్యాబ్ తదితర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని ఏసీపీ సూచించారు. ముఖ్యంగా ముందు సీటులో కూర్చున్నవారు మాత్రమే కాకుండా, సాధ్యమైనంత వరకు వెనుక సీటులో ప్రయాణించే వారు కూడా సీట్‌బెల్ట్ ధరించడం అలవాటుగా చేసుకోవాలని కోరారు. ఓవర్‌టేకింగ్‌లో తొందర వద్దు ముందున్న వాహనాన్ని ఎలాగైనా దాటాలనే ఉద్దేశంతో ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేయవద్దని సూచించారు. మలుపులు, బ్రిడ్జిలు, జంక్షన్లు, ఎదురుగా వాహనాలు వస్తున్న ప్రాంతాలు, పరిమిత దృశ్యమానత ఉన్న ప్రదేశాల్లో ఓవర్‌టేకింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వాహనదారులు రహదారి పరిస్థితులకు అనుగుణంగా వేగాన్ని నియంత్రించుకోవాలని, ముందున్న వాహనంతో తగినంత సురక్షిత దూరం పాటించాలని సూచించారు. రాత్రి ప్రయాణంలో ప్రత్యేక జాగ్రత్తలు రాత్రి సమయంలో రహదారిపై దృశ్యమానత తగ్గే అవకాశం ఉన్నందున వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ తెలిపారు. ఎదురుగా వచ్చే వాహనాల హెడ్‌లైట్ల వల్ల చూపు దెబ్బతినే పరిస్థితుల్లో వేగాన్ని తగ్గించి, నియంత్రణతో ప్రయాణించాలని సూచించారు. నిద్ర మత్తులో లేదా తీవ్ర అలసటతో వాహనం నడపకూడదని, అవసరమైతే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో నిలిపి విశ్రాంతి తీసుకున్న తర్వాత ప్రయాణాన్ని కొనసాగించాలని తెలిపారు. రోడ్డు మీద ప్రతి ఒక్కరి బాధ్య తరోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు, వాహన యజమానులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని ఏసీపీ పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, నోఎంట్రీ మార్గాల్లో ప్రవేశించకపోవడం, వన్‌వే నిబంధనలను పాటించడం, వేగ పరిమితులను గౌరవించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి ప్రాథమిక భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. "రోడ్డుపై మనం చేసే ప్రతి నిర్ణయం మన జీవితాన్నే కాకుండా, ఎదురుగా వచ్చే వ్యక్తి జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవడమే అసలైన విజయము." అని ఏసీపీ సారంగపాణి పేర్కొన్నారు.

## భవన నిర్మాణం కార్మికులు సంఘటితం కావాలి



**టేకులపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

భవన నిర్మాణ కార్మికులు ఇతర కార్మికులు సంఘటితం కావాలి అని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు ఆత్మకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రతి నెల ఒకటవ తారీఖున తప్పనిసరిగా పని బంధు పాటించాలని అన్నారు. కార్మికులు సంఘ అభివృద్ధి కోసం తమ హక్కులు సౌకర్యాల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు భవన ఇతర నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ధనసరి నరేష్ అలేం రాజు కళ్యాణ్ రవీందర్ ఇస్లావత్ నామ గణేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగులకు ఘన సన్మానం



**కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన, బదిలీ అయిన వైద్య ఉద్యోగులను గురువారం శాలువాలు కప్పి సిబ్బంది ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. జ్ఞాపికలను అంద జేశారు. సాంప్రదాయబద్ధంగా వీడ్కోలు పలికారు. హెచ్ ఈ ఓ కే. వెంకటేశ్వర్లు సిహెచ్ఓ గా పదోన్నతి పై మహబూబాబాద్ జిల్లా ఉగ్గంపల్లి పిహెచ్సికి, డిపిఎంఓ బి. కృష్ణ ఖమ్మం డిప్యూటీ డీఎంహెచ్ఓ ఆఫీస్ కు, నర్సింగ్ ఆఫీసర్ పుష్పలత గుండాల పీహెచ్సీకి, ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు వైరా పీహెచ్సీకి బదిలీ అయ్యారు. అదే విధంగా ఏఎన్ఎం టీ. తులసి కారేపల్లి మండలం గాంధీ పురం సబ్ సెంటర్ కు, ఏఎన్ఎం వి. అరుణ ఎంవి పాలెం పీహెచ్సీకి, సీనియర్ అసిస్టెంట్ అనురాధ బదిలీపై మెడికల్ కాలేజీకి వెళ్లడంతో వారిని ఘనంగా



సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ చేసే సేవలను బట్టే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. బాధ్యతయు తంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి వారు వృత్తికే వన్నె తేవటం అభినందనీయ మన్నారు. అందరికీ ఆరోగ్యమును అందించటమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని పిలుపుని చ్చారు. నిర్దేశించిన లక్ష్యాలను కూడా అధిగమిం చాలన్నారు. ఘనంగా నిర్వహించిన ఈ సన్మాన మహోత్సవ, వీడ్కోలు కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి తో పాటు డాక్టర్ సుదీప్, సిహెచ్ఓ వెంకటలక్ష్మి, పీహెచ్ఎన్ స్వర్ణమార్త, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్లు రాధాకృష్ణ, నరేందర్, లక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్స్ తో మలేరియా అధికారి సమావేశం

**ఖమ్మం వైద్య విభాగం అక్టోబర్ 1 (ప్రభాత వార్త )**

జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు జిల్లాలోని లాబ్ టెక్నీషియన్ లతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఆరోగ్య కేంద్రం వారీగా చేసిన పరీక్షలను పరిశీలించారు. ముఖ్యంగా డెంగీ కి సంబంధించిన వివరాలను పరిశీలించారు. నెలవారి నివేదికలను తీసుకొని వారికి కావల సిన డెంగీ రాపిడ్ కిట్స్ ,మలేరియా రాపిడ్ కిట్స్, స్టెయినింగ్ కెమికల్స్ ,మైక్రోస్లిడ్ లను సప్లై చేశారు. లాబ్ పరీక్షలను సమర్థవంతంగా చేయమని వారి వివరాలను కరెక్ట్ గా నమోదు చేయలని తెలిపారు. ఇంచార్జి అసిస్టెంట్ మలేరియా అధికారి వేణుగోపాల్ ,ఖమ్మం జిల్లా లాబ్ టెక్నీషియన్ పాల్గొన్నారు.

## గోదావరి కరకట్ట సర్వేను అడ్డుకున్న కొల్లు చెరువు సొసైటీ సభ్యులు

**చెరువును సర్వే పరిధి నుంచి మినహాయించాలని డిమాండ్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలో చేపట్టిన గోదావరి కరకట్ట నిర్మాణానికి సంబంధించిన సర్వేను మండల కేంద్రంలో కొల్లు చెరువు సొసైటీ సభ్యులు గురువారం అడ్డుకున్నారు. కరకట్ట నిర్మాణ పనుల పరిధిలో తమ జీవనాధారమైన కొల్లు చెరువు ప్రభావితమయ్యే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కొల్లు చెరువుపై ఆధారపడి పలువురు జీవనోపాధి పొందుతున్నారని, చెరువు దెబ్బతింటే తమ కుటుంబాల జీవనాధారానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కరకట్ట నిర్మాణానికి సంబంధించిన సర్వేను వెంటనే నిలిపివేయాలని, సర్వే పరిధిలో కొల్లు చెరువును చేర్చకుండా చూడాలని అధికారులను కోరారు.తమ జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని కొల్లు చెరువును పరిరక్షి ంచేలా చర్యలు తీసుకోవాలని, సమస్యను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు.

## సేవకు వందనం

**వైకుంఠ దామం నీటి మోటార్‌కు సర్వీస్ వైర్ వితరణ**

**బాలు చారిటబుల్ ట్రస్ట్ కు పలువురు కృతజ్ఞతలు**

ఖమ్మం అక్టోబర్ 1, ప్రభాత వార్త:



ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ హిందూ స్మశాన వాటిక ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వైకుంఠ దామంలో ఉన్న మోటార్ కు గురువారం 100 మీటర్ల సర్వీస్ వైర్ వితరణ చేసి నీటిమోటార్ ను పునరుద్ధరణ చేసినందుకు బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు కు స్థానిక ప్రజలు,మాజీ కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ ౖ వెంకన్న అభినందనలు తెలియజేశారు.ఇటీవల వైకుంఠ దామం కు అంత్యయక్రియలకు వచ్చే బంధువులు మోటార్ రిపేర్ కు రావడంతో, నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దింతో అక్కడి ప్రజలు మోటార్ రిపేర్ సమస్యను బాలు ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు కు వివరించగా,తన సొంత ఖర్చుతో మోటార్ మరమ్మతు పూర్తి చేసి నీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.నీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చిన రెండు రోజుల్లోనే, సర్వీస్ వైర్ పూర్తిగా డ్యామేజ్ అయ్యింది. నీటి సౌకర్యం మళ్ళీ నిలిచిపోయింది.స్థానిక మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జెల లక్ష్మీ ౖ వెంకన్న సూచన మేరకు,ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు మరోసారి తన సొంత ఖర్చులతో 100 మీటర్ల సర్వీస్ వైర్ బండిల్ కొనుగోలు చేసి నీటిమోటార్ కు శాశ్వత పరిష్కారం చూపి,నీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.వైకుంఠ దామం కు వచ్చే ప్రజలకు ఉపయోగపడే పని చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక ప్రజలు,మాజీ కార్పొరేటర్గజ్జెల లక్ష్మీ ౖ వెంకన్న లు బాలుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంకాల వీరభద్రం, గుండెపోగు చిరంజీవి,ట్రస్ట్ సభ్యురాలు చెరుకుపల్లి ప్రవళిక, పి.వేణు ,కె.సైదులు, గురవయ్య ,కె.కాశయ్య, గట్టికొండ చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్స్ తో మలేరియా అధికారి సమావేశం

ఖమ్మం వైద్య విభాగం అక్టోబర్ 1 (ప్రభాత వార్త )



జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు జిల్లాలోని లాబ్ టెక్నీషియన్ లతో ర మీటింగ్ పాత జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రకారం నెల నెలా వారు చేసిన పరీక్షలను పరిశీలించడం జరిగింది ముఖ్యంగా డెంగీ కి సంబంధించిన వివరాలను పరిశీలించారు. నెలవారి నివేదికలను తీసుకొని వారికి కావలసిన డెంగీ రాపిడ్ కిట్స్ ,మలేరియా రాపిడ్ కిట్స్, స్టెయినింగ్ కెమికల్స్ మరియు మైక్రోస్లిడ్ లను సప్లై చేశారు. ఈ సందర్భంగా లాబ్ పరీక్షలను సమర్ధవంతంగా చేయమని వారి వివరాలను కరెక్ట్ గా నమోదు చేయలని తెలిపారు. ఇంచార్జి అసిస్టెంట్ మలేరియా అధికారి వేణుగోపాల్ మరియు ఖమ్మం జిల్లా లాబ్ టెక్నీషియన్ పాల్గొన్నారు.

## ఎం ఎల్ సి ఓటర్ల నమోదు ప్రక్రియపై బిజెపి సన్నాహక సమావేశం

అక్టోబర్ 01, ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్:వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియపై హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సన్నాహక సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎంఎల్ఏ డాక్టర్.పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. .. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి, మాజీ ఎంపీ శ్రీ బూర నర్సయ్య గౌడ్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు...ఈ సందర్భంగా డాక్టర్. కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని సూచించారు.పట్టభద్రుల ఓటు హక్కు – ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకం! !!!!!ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా పదధికారులు మండల, డివిజన్ అధ్యక్షులు వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం వారోత్సవాల్లో సామూహిక శ్రీమంతాలు

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 1(ప్రభాత వార్త )



ఖమ్మం నగరంలోని ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ద్వారకానగర్ , భురహాన్‌పురం సెక్టార్లలో పోషణ మాసం వారోత్స వాల్లో భాగంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు , అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ వీర భద్రమ్మ , మాజీ కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం , రాపర్తి శరత్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు గర్భిణీలు , బాలింతలు , చిన్నారులు తీసుకోవాల్సి న పోషకాహారంపై అవగాహన కల్పించారు . అనంతరం గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా చీర , సారె అందించి , గాజులు తొడిగి ఆశీర్వదించారు . సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు ఖమ్మంలో పోషణ మాసం వారోత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు . ఇందులో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ గర్భిణీలు , బాలింతలు , చిన్నారులకు అవసరమైన పోషకాహారం , టీకాలు , మందులు , ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు . పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు చిన్నారుల్లో అంగవైకల్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని వారు పేర్కొన్నారు .

## కేయూలో నూతన పరిపాలన అధికారుల నియామకం ఎడ్యుకేషన్

కేయూ అక్టోబర్ 1 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స లర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పలువురు అధికారులను ఒక సంవత్స రం కాలానికి వివిధ బాధ్యతల్లో నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఇంగ్లీష్ విభాగ సహా ఆచార్యురాలు డాక్టర్ బి. దీపా జ్యోతికి అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా, పీజీ కళాశాల ప్రిన్సి పాల్ పి. నిర్మలకు మహిళా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సి పాల్‌గా నియామక పత్రాలు అందజేశారు. అకాడమిక్ ఆడిట్ డీన్‌గా ఉన్న ఆచార్య జి. హనుమంత్ స్థానంలో న్యాయ కళాశాల ఆచార్యులు ఆచార్య ఎం. శ్రీనివాస్ ను, లీగల్ సెల్ డైరెక్టర్‌గా ఉన్న ఆచార్య ఎం. శ్రీనివాస్ స్థానంలో న్యాయ కళాశాల ఆచార్యులు డాక్టర్ ఎన్. సుదర్శన్ ను అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ అకుతోట శ్రీనివాసులును నియమించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని కొణిజర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 మార్చి 15 న నమోదైన కేసులో గౌరవ న్యాయస్థానం నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష విధించింది.కేసు వివరాలు:కొణిజర్ల మండలం, మల్లుపల్లి గ్రామం,గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ అయిన దారావత్ సీతారాములు,(48 సం,,) అనే వ్యక్తి అదే గ్రామంలో బానోత్ బాలాజీ ఇంటి వద్ద డ్రైనేజి చెత్త తీసే విషయంలో తరుచు గొడవపడుతూ, ఉద్దేశ్యపూర్వకంగా తన చేతిలో ఉన్న పికాసి పార తో బాలాజీ తలపై కొట్టగా తలపగిలి తీవ్ర రక్త గాయం అవడంతో బాధితుల ఫిర్యాదు తో కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కొణిజర్ల పీఎస్ క్రైమ్ నం. 66/2025, శీది.వ్రి. 52/2025, సెక్షన్ 109(1) తీవిళీ కింద కేసు నమోదైంది.నిందితుడిపై నేరం రుజువు కావడంతో సెక్షన్ 109(1) తీవిళీ కింద ఒక సంవత్స రం కఠిన కారాగార శిక్ష (శి।)తో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ గౌరవ న్యాయస్థానం: రెండోవ అదనపు జిల్లా !! సెషన్స్ కోర్టు,ఇన్‌చార్జి కోర్టు: స్పెషల్ ఉమెన్ కోర్టుఐదోవ అదనపు జిల్లా !! సెషన్స్ కోర్టు,గౌరవ న్యాయమూర్తి శ్రీ వాసుకుల శ్రీనయ్య తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 3 నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ఎస్సై బి. సూరజ్, వ్యవహరించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్: శ్రీమతి శి.జు.దీ. లక్షి ్మ,కోర్టు కానిస్టేబుల్ శి. మల్లిక్ హరి రావు, కోర్టు లైజన్ ఎస్సై రీ. శ్రీకాంత్, హోంగార్డ్ అధికారి సయ్యద్ యూసఫ్ సేవలందించారు.

## పరకాలలో దారుణం కూతురు మృతి..

**తల్లికి తీవ్ర గాయాలు**

పరకాల అక్టోబర్ 1 (ప్రభాత వార్త )



పరకాల పురపాలక సంఘం పరిధిలోని ఆకులవాడలో తల్లి, కూతురిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో కూతురు కోడెల సుగుణమ్మ (60) మృతిచెందగా, తల్లి కోడెల లక్ష ్మక్క (86) తీవ్ర గాయాలతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.స్థానికుల కథనం ప్రకారం .. గురువారం సాయంత్రం కోడెల లక్ష ్మక్క కుమారుడు కోడెల వీరాస్వామికి కొందరు ఫోన్ చేసి, మీ తల్లి, అక్క ఇంటి బయట కనిపించడం లేదని సమాచారం అందించారు. దీంతో వీరాస్వామి హుటాహుటిన ఇంటికి చేరుకుని చూడగా, తన అక్క సుగుణమ్మ రక్తపు మడుగులో పడి కనిపించినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.పరకాల ఏసీపీ సతీష్‌బాబు, సీఐ ప్రవీణ్‌కుమార్ ఘటనాస్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మృతురాలు సుగుణమ్మకు తలకు బలమైన గాయాలు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. గాయపడిన లక్ష ్మక్కను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించేందుకు క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. పరకాల సిఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దయతో చేస్తున్నట్లు చెప్పారు.